విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు 12-75
6 నెలలకు	రు 22-00	...	రు 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

SALANADHRA Phone 6376

ఉదయం

Regd No. H. 203

విశాలాంధ్ర

నం 2577

సంపుటి 17, సంచిక 14] విజయవాడ 24—4—1967 సోమవారం [4 పేజీలు 12 పై.

ఇండోనీషియాకు చైనా నిరసన

హాంకాంగ్ ఏప్రిల్ 23

జకార్తాలో వేలాదిమంది యువకులు చైనా జాతీయులపై నిన్న దాడిచేసి ఆస్తులకు నష్టం కల్గించిన ఘటనలపై చైనా నేడు ఇండోనీషియాకు నిరసన తెలిపింది

రెండేళ్ల అనంతరం రోదసీలో సోవియట్ పౌరుని విహార యాత్ర

'సయూజ్'లో వ్లాడిమిర్ కొమరోవ్ భూ ప్రదక్షిణం ప్రారంభించినట్టు 'టాస్' ప్రకటన

మహాద్భుత ప్రయోగం సంభవమని అమెరికన్ శాస్త్రవేత్తల ఊహ

మాస్కో ఏప్రిల్ 23

రెండేళ్ళ అనంతరం సోవియట్ యూనియన్ తిరిగి మానవునితో రోదసీ నౌకను ప్రయోగించింది సోవియట్ పౌరుడు వ్లాడిమిర్ కొమరోవ్ తన జీవితంలో రెండవ దఫా రోదసి విహార యాత్ర సాగిస్తున్నారు

సోవియట్ రోదసి ప్రయోగించిన రోదసీ నౌక పేరు సయూజ్' వ్లాడిమిర్ కొమరోవ్ దీని నడుపుతున్నారు అని టాస్ వార్తా సంస్థ తెలిపింది

ఈ రోదసీనౌకను నడుపుతున్న వ్లాడిమిర్ కొమరోవ్ రోదసీ యాత్ర జరపడం ఇది రెండవ పర్యాయం

ఈ రోదసీ నౌక సయూజ్ కక్ష్యలో ప్రవేశించిందని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది కజక్స్తాన్‌లోని బైకనూర్ ప్రాంతంలోని ఒక రోదసి ప్రయోగకేంద్రం నుండి దీనిని ప్రయోగించినట్లు పరిశీలకులు భావిస్తున్నారు

రెండేళ్ల క్రితం సోవియట్ తిరిగి మానవులతో రోదసీనౌకలను ప్రయోగించినప్పుడు ఎత్తుతం సోవియట్ రోదసీలో అద్భుతకృత్యాలను చేయగలదని ఎరిశిలుడు భావిస్తున్నారు

తాను బాగా వున్నానని అంతరిక్ష యాత్రికుడు కొమరోవ్ మోకరు ఎంపిన సందేశాలద్వారా తెలిపినట్లు టాస్ ప్రకటించింది

మాస్కో కాలమానం ప్రకారం 3 30 గంటలకు ఈ వ్యోమనౌక కక్ష్యలో ప్రవేశించిందనీ నిర్ణీత కక్ష్యదరిదాపుకు చేరిందని టాస్ ప్రకటించింది

కొత్తగా ప్రయోగించిన వ్యోమనౌకను పరిశీలించడం అంతరిక్షయానం జరుపుటం గగన వ్యోమనౌకలోని యంత్రాలు తదితర విషయాలను పరీక్ష చెయ్యడం అంతరిక్ష యాత్రజరుగుచుండగా, విస్తృతమైన శాస్త్రీయ భౌతిక సాంకేతిక ప్రయోగాలను పరిశీలించడం వైద్య జీవశాస్త్రానికి సంబంధించిన విషయాలను అధ్యయనం చేయడం అంతరిక్షయానంలో మానవులపై కలుగజేసే వివిధ అంశాలను పరీక్షచేయడం యీ ప్రయోగం ముఖ్య లక్ష్యమని టాస్ ప్రకటించింది

భూమికి 125 మైళ్ళు కనిష్ఠదూరంలోనూ 140 మైళ్లు గరిష్ఠదూరంలోనూ 88 6 నిముషాల కొకమారు భూమిచుట్టు సయూజ్ ప్రదక్షిణం చేస్తున్నదని టాస్ ప్రకటించింది

అమెరికన్ శాస్త్రవేత్తల ఊహ

ప్రస్తుతం సోవియట్ యూనియన్ తమలూనా 13 ప్రయోగాన్ని పురస్కరించుకొని నూతన ప్రయోగాలను చూసుకోవచ్చునని వారు మను ఖలలోకాదిన రెండు రోదసి నౌకలను ప్రయోగిస్తారని వీటిలో ప్రయాణించే అంతరిక్ష యాత్రికులు తాము ప్రయాణిస్తున్న నౌకలనుండి బయటకువచ్చి రెండవనౌకను చేరుకొనడానికి ప్రయత్నించగలరని ఈ విధంగా అంతరిక్ష పరిశోధనా కార్యక్రమంలో సోవియట్ ముందున్నట్లుకనుపరుచేయగల్గుతున్నారని అమెరికా శాస్త్రవేత్తలు భావిస్తున్నారు

సోమవారంనాడు రెండు రోదసీ నౌకలను ప్రయోగించగలరను తెలుస్తున్నది గతంలో సోవియట్ చేసిన అన్ని ప్రయోగాలను యిది అతిక్రమించగలదను తెలుస్తున్నది

కొసిగిన్ పసుసి

మాస్కో ఏప్రిల్ 23

సోవియట్ ప్రధాని కొసిగిన్ నిన్న క్రెమ్లిన్ భవనంలో జరిగిన లెనిన్ జయంతి ఉత్సవ సభకు హాజరు కాలేకపోయారు కొసిగిన్ స్వల్ప అస్వస్థత నుండి కోలుకుంటున్నారని అక్కడి వార్తలు తెలుపుతున్నాయి

కొలంబియాలో గెరిల్లాదాడి

బొగోటా [కొలంబియా] ఏప్రిల్ 23

కొలంబియాలోని మారుమూల కొండ ప్రాంతంలో ఒక సైనిక గస్తీబృందాన్ని గెరిల్లాలు ఒక్కుమ్మడి అయుధ సైనికులను పదిమందిని 17 మందిని గాయపరచారని సైనికవర్గాలవారు నేడిక్కడ వెల్లడించారు

పాలస్తీనా విముక్తి సమితి యాసర్ అరాఫత్ నుండి గుడిపాడు కో శ్రీ వరుసగా ఆస్ట్రేలియా కజకస్థాన్ కు కజక కవి యని బిరుదు నిచ్చారు.

అమెరికా అధ్యక్ష పదవికి డాక్టరు కింగ్ పోటీ సంభవం

న్యూయార్క్ ఏప్రిల్ 22

వచ్చే సంవత్సరం అమెరికా అధ్యక్ష ఎన్నికకు జరుగనున్న ఎన్నికలలో వియత్నాం యుద్ధ వ్యతిరేక శాంతి తరఫున డాక్టరు మార్టిన్ లూథర్ కింగ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కలదని బి బి సి విలేకరి తెల్పుతున్నారు

అమెరికాలో వియత్నాం యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నవారి ఓట్లను సేకరించడానికి డాక్టర్ కింగ్ అన్నివిధాల తగిన అభ్యర్థి అని వారనుకొంటున్నారు ప్రతిపక్షవర్గాలు భావిస్తున్నాయి

అమెరికా కేంద్ర గూఢచారి శాఖ చర్యలు

ఐరాస ఆర్థిక, సాంఘిక సమితి ఉపసంఘ నివేదికలో జోడించడానికి నిర్ణయం

ఐ రాస, ఏప్రిల్ 22

అమెరికా కేంద్ర గూఢచారిశాఖ కార్యకలాపాలు ప్రభుత్వేతర సంస్థలలోదాని చొరబాట్లు తదితర విషయాలపై ఐ రాస ఆర్థిక సాంఘిక సమితికి, చెందిన ఉపసంఘం తయారు చేసే నివేదికలో జోడించబడుతాయి

గత మాసంలో జరిగిన యీ ఉపసంఘ సమావేశంలో ప్రభుత్వేతర సంస్థల గుర్తింపుకు సంబంధించిన ప్రమాణాలపై చర్చిస్తూ అమెరికా గూఢచారిశాఖ కార్యకలాపాలపై చర్చ జరిగినప్పుడు అందులోని ప్రతినిధివర్గాలు చేసిన వ్యాఖ్యల పేరాను యీ నివేదికతో జోడించడానికి యీ ఉపసంఘం నిర్ణయించింది.

ఈ నివేదికలో యీ విషయమై ప్రత్యేకంగా ఒకే పేరాను జోడించాలని సోవియట్ యూనియన్ వత్తిడిచేయగా కమిటీ ఇందుకు అంగీకరించింది ఈ ప్రతిపాదనను టాంజానియా భారతదేశం స్వీడన్, జెకోస్లోవేకియా ఫ్రాన్స్ బల్గేరియా ఒక దశలో ఫిలిప్పైన్సుగూడా బలపరిచింది

ప్రతినిధివర్గాలు చేసిన వ్యాఖ్యలు సంక్షిప్త పత్రంలో వున్నాయని వాదిస్తూ అమెరికా యిందుకు అడ్డుపుల్లవేయాలని ప్రయత్నించింది అయితే దానిపై చర్చలు జరిగిన తర్వాత అమెరికా తన వైఖరిని మార్చుకొన్నది

ఆఫ్రికా దేశాలతో సన్నిహిత సంబంధాలు

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగం

న్యూఢిల్లీ ఏప్రిల్ 23

ఆఫ్రికా దేశాలతో భారతదేశం సన్నిహిత సంబంధాలను, బంధుత్వాలను పెంపొందించుకోవాలని లోక్‌సభ స్పీకర్ శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ ఆఫ్రికా శాంతి ఎగుమతి గోష్ఠి ప్రారంభిస్తూ పార్లమెంటు,

ఈ గోష్ఠి మూడు రోజులపాటు జరుగుతుంది

దక్షిణ వియత్నాంలో అమెరికా సైనికుల తిరుగుబాటు

50 మంది సైనికుల వధ

హాంకాంగ్ ఏప్రిల్ 23

ఫు తాయిలో మోక్‌మంతంలో దాయూ బాబ్ స్థావరం వద్దవున్న అమెరికా నాలుగవ తరగతి విభాగానికి చెందిన మూడవ పదాతిదళంలోని 50 మంది సైనికులుపైగా సైనికులు కాల్చి చంపారని ఉత్తరవియత్నాం అధికారవార్తాసంస్థ నేడు వెల్లడించింది

చెప్పబడిన ఒక యూనిట్ సహాయానికి పిల్చినప్పటికీ నిరాకరించిన అధికారులను తిరస్కరించినందుకు కారణంగా వీరిని కాల్చి చంపారు

పైగా 13 గుర్రాలను తగులబెట్టారనీ 30 నిముషాలసేపు సాగిన భయంకర పోరాటంలో 3 హెలికాప్టర్లను నేలకూల్చివేయబడినాయను యీ వార్తా సంస్థ తెలిపింది

ఏప్రిల్ 14 వ యీ తిరుగుబాటు జరిగిందనీ వెంటనే ఆ స్థావరాన్ని 3 రోజులపాటు యూనిటేయబడుచుండగా అమెరికా సైన్యాధికారులు ఆ దేశ విలేకరులనుగూడా తొలిసింది

ఇది దారుణ మయిన రక్తపాత మనీ వియత్నాంగ్ రేడియో తెలిపిందని యీవార్తా సంస్థ ఉటంకించింది

ఇప్పటికి మొత్తం 1771 అమెరికా విమానాల కూల్చివేత

ఉత్తర వియత్నాంచే

హాంకాంగ్ ఏప్రిల్ 23

ఉత్తర వియత్నాం యింతవరకు 1771 అమెరికా విమానాలను కూల్చివేసిందని ఉత్తర వియత్నాం వార్తా సంస్థ తెలిపింది

ఏప్రిల్ 19 న తన భూభాగంపై నాలుగు అమెరికా విమానాలు కూల్చివేయబడ్డాయని యీ వార్తా సంస్థ తెలిపింది

స్వెత్లానా పత్రికా గోష్ఠి వాయిదా

తిరిగి ఒకవారం జరుపగలదట

న్యూయార్క్, ఏప్రిల్ 23

సోమవారం నాడు జరుపనుద్దేశించిన స్వెత్లానా స్టాలిన్ కూతురు స్వెత్లానా వాయిదా వేసుకొన్నది వచ్చే బుధవారం నాడు స్వెత్లానా గోష్ఠి జరుపుతుందట

వియత్నాంలోని అమెరికా సైన్యాధిపతి జనరల్ విలియమ్ సి వెస్ట్‌మోర్‌లాండ్ రేపు జరిపే టెలివిజన్ గోష్ఠికి అంతరాయం కలుగుతుందని ఆ మేరకు సహకారాలు వెల్పారని డాక్టర్ బెంజమిన్ స్పాక్ గతరాత్రి చెప్పారు ఆయన ఎంతో స్వేతా వారాసిన 80,000 పదాల గ్రంథాన్ని తప్పుగా చేసి పెడుతున్నది.

మురార్జితో బల్గేరియా మంత్రిమండలి ఉపాధ్యక్షుని భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

బల్గేరియా ప్రధానమంత్రి టాడోర్ జివ్ ఉప ప్రధాని మురార్జీదేశాయ్‌ను నేడిక్కడ కలుసుకున్నారు

ఆర్థిక విజ్ఞానశాస్త్ర రంగాలలో ఉభయ దేశాల మధ్య బలీయ సహకారముండాలన్న విషయమై చర్చించు జరిపారు

కొన్నిసంవత్సరాల క్రితం బల్గేరియా ప్రకటించిన 1.5 కోట్ల డాలర్ల బహుమతి ఒప్పందానికి సంబంధించిన పరస్పరులపై మే 2 న ఉభయ నాయకులు సంతకాలు చేస్తారు

రాంచీ బెంగెడ్‌పూర్ కలకత్తా మద్రాస్, బెంగుళూరు, అహమ్మదాబాద్ చండీగఢ్‌లను ఆయన సందర్శిస్తారు

అక్రా ఏప్రిల్ 23

ఘనా గత సోమవారం నాడు విశాల తిరుగుబాటు జరిగిన యుద్ధ నౌకా నాయకులపై విచారణ జరుపుచుండగా పరస్పరవిరుద్ధ పాలకులు లెఫ్టినెంట్ జనరల్ జోసెఫ్ అక్రా నిన్న ఇక్కడ ప్రకటించారు.

బొంబాయిలో మందకొడిగా పోలింగ్

బొంబాయి, ఏప్రిల్ 23

ఈశాన్య బొంబాయి పార్లమెంటరీ నియోజకవర్గాలు పోలింగ్ నేటి మధ్యాహ్నం వరకు చాలా మందకొడిగా సాగినది.

పోలింగ్ అధికారులు ఏకాంతంగా దాదాపు గోప్యం గుప్తంగా మాట్లాడుతున్నారని చెప్పవచ్చు పోలింగ్ కేంద్రాలలో ఎక్కడా హడావుడి లేదు

నియోజకవర్గ సంతటా ఎరిస్థితి ప్రశాంతంగా వుందని పోలీసు అధికారులు తెలుపుతున్నారు

బొంబాయి శివార్లలోగల పట్టణాలలోను వారిళ్ళ ప్రాంతాలలోను పోలింగ్ కాస్త ఎక్కువగా సాగుతున్నది గ్రామాలలో పోలింగ్ మరీ మందకొడిగావుంది కొన్ని కొన్ని గ్రామాలలో మధ్యాహ్నానికి 50 ఓట్లు కూడా పోల్‌కాని కేంద్రాలు వున్నాయి

పోలింగ్ సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది ఓట్లు లెక్కింపు రేపు జరుగుతుంది

ఈ నియోజక వర్గంలో మాజీ రక్షణ మంత్రి శ్రీకృష్ణమీనన్, కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి తారాకేశ్వరి మధ్య ప్రధానమైన పోటీ జరుగుతున్నది

భావనగర్‌లో ముందకొడి పోలింగ్

భావనగర్ ఏప్రిల్ 23

భావనగర్ లోకసభ నియోజకవర్గంలో నేడు పోలింగ్ మందకొడిగా సాగుతున్నది.

మొదటి మూడు గంటలలోగా సుమారు 15 శాతం ఓట్లు మాత్రమే పోలైనవి ఫిబ్రవరిలో జనరల్ ఎన్నికలు జరిగినప్పుడు ఈ నియోజకవర్గంలో మొదటి మూడుగంటల లోపు 30 శాతానికిపైగా ఓటు పోలైనవి

ఇక్కడ స్వతంత్ర పార్టీ కాంగ్రెసు అభ్యర్థుల మధ్య ప్రధానంగా పోటీజరుగుతున్నది.

బీహార్‌లోని పులమావ్, గయ జిల్లాలలో నిత్యం 32 వేలమంది క్షుధార్తులకు ఆహారం: వివిధసంస్థలు కార్యకర్తలచే

రాజోట, ఏప్రిల్ 23

బీహార్ ఔరంగాబాద్ అయిన పీహార్ యాత్రలోని గయ, ఎనిమిదో జిల్లాలలో యేర్పాటు చేయబడిన శిబిరాలలో రోజూ 12 వేల మందికి ఆహారం అందిస్తున్నారు

ఔరంగాబాద్‌కు చెందిన ఒకసంస్థ సుబాన్ సాంఘిక సంక్షేమ కార్యకర్తలు యీ శిబిరాలను నిర్వహించుచున్నారు

పలమావ్ జిల్లాలో 8 శిబిరాల ద్వారా 8 వేల మందికి సాయత్ కార్యకర్తలకమిటీ ఆహారం అందజేస్తున్నదనీ విరికో అనేక మంది స్త్రీలు, బాలురికు ఎక్కువగా పైకమిటీ కార్యదర్శి రతిభాయ్ గోకియా చెప్పారు

వీటిని జనవరి 20 న యేర్పాటుచేశారు ఆగస్టు చివరవరకూ వీటిని కొనసాగిస్తారు వెనుకబడ్డ ఎరుపోవక కేంద్రం గూడ నడుపబడుతుందని అన్నారు

పలమావ్‌లో ఎతవాయకుడు రాంక్రోదీ మహారాజా 18 వేలమందిని, గయాజిల్లాలో రవిశంకర్ మహారాజా 6 వేల మందిని పోషిస్తున్నారు

మేమొదటివారంలో రాష్ట్ర ఉద్యోగుల ప్రదర్శనలు

హైదరాబాద్ ఏప్రిల్ 22

రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన రిక్రూటింగుపట్ల వత్యతిరేకంగా మే నెల మొదటి వారంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు నిరసనప్రదర్శనలు జరుపుతారని తెలుస్తోంది

ఉద్యోగుల సంఘంతో సంప్రదించకుండా ప్రభుత్వం ఈ దాదాపు వ్యవస్థకు ఒడిగట్టడం దురదృష్టకరమని యన్ జి ఓ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ సత్యనారాయణ అన్నారు

'ఉద్యోగుల పొదుపుకు వ్యతిరేకంకాదు అయితే నైపుణ్యాన్ని బలిచేసి పొదుపు చేయటం తప్పు అని అన్నారు.

తమ నెత్తిన ఏమిగుమాంటి ప్రయోగం పన్నినట్టుంటే ఉద్యోగులు నిస్పృహయుతంగా, ప్రేక్షకులుగా కూర్చోలేరని ఆయన హెచ్చరించారు

ప్రభుత్వ దుష్పరిపాలనకు దళారీగా పోరాటం సాగుతుందని చెప్పారు

గుంటూరులో జరిగిన యన్ జి ఓ ల కార్యవర్గ సమావేశం నిరవధిక కార్యక్రమాన్ని యూ పొందించినట్లు తెలుస్తోంది ఈ నిర్ణయాలను ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ కమిటీ ఖరారు చేయగలదని తెలుస్తోంది

శ్రీ కేదార్ ఘోష్

రాజీనామా పాత్రికేయుల వేతన సంఘ సభ్యులు

ఇంఫాల్, ఏప్రిల్ 23

పాత్రికేయుల వేతన సంఘంలోని ఉద్యోగుల ప్రతినిధి శ్రీ కేదార్ ఘోష్ వేతన సంఘ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారని వేతన సంఘం సెక్రటేరియట్‌నుండి తెలుస్తున్నది

రాజీనామాకు కారణాలేమో తెలియ వచ్చలేదు

'స్టేట్స్‌మన్' పత్రిక జనరల్ మేనేజర్‌గా ఆయన నియమించబడ్డారు మే 1న నూతన పదవిని స్వీకరిస్తారని తెలుస్తున్నది

తన స్థానే యింకొకరిని నియమించవలసిందిగా అయిన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ రాజీనామా పత్రాన్ని సమర్పించారు.

రు 1,25,000 విలువచేసే ఆహారధాన్యాల పట్టివేత

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా నర్సాపురంలో; విజయవాడ ప్రత్యేక గూఢచారిశాఖచే

విజయవాడ ఏప్రిల్ 23

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా నర్సాపురంలో మిల్లు యజమాని శ్రీ ఇనుగంటి బుచ్చివెంకటనరసింహారావు యింటిలోని గోదాములపై విజయవాడ ప్రత్యేక గూఢచారి శాఖవారు మెరుపుదాడిచేసి 1,25 000 రూపాయల విలువచేసే ధాన్యాన్ని నిన్న వెలికితీసారు

మిల్లు గోదాములో 2 వేల క్వింటాళ్లు, ఇంట్లోవున్న గోదాములో 1000 క్వింటాళ్ళ ధాన్యం నిల్వకొన్నారు

దీనికి పి వెంకటరమణరెడ్డి పోలీసు డిప్యూటీ సూపర్వైజరు ప్రత్యేక గూఢచారి శాఖ విజయవాడ, ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం పూర్ణ చందరావు, శ్రీయస్ లక్ష్మీకాంత్ శ్రీ యస్ యస్ భూపాల్ (పోలీసు ఇనస్పెక్టర్లు) పాల్గొన్నారు

ఆహార కంట్రోల్ ఆర్డర్, అత్యవసర వస్తువుల చట్టం (1955)కింద విన్నవించిన పోలీసుస్టేషన్‌లో కేసు రిజిస్టర్ చేసారు శ్రీ బుచ్చి వెంకటనరసింహారావు తప్పించుకొని వెళ్ళారు కేసు దర్యాప్తు జరుగుతున్నది.

మద్రాసు శాసనమండలికి కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

తంజావూరు ఏప్రిల్ 23

తంజావూరు జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం నుండి మద్రాసు రాష్ట్ర శాసన మండలికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ పి ఎతిరాజ్ ఎన్నికయ్యారు

మహాజన కమిషన్ కాసర్‌గోడ్ పర్యటన సందర్భంలో పికెటింగ్ జరపడానికి కేరళ విద్యార్థి కాంగ్రెస్ పూను స్థియించారు

అస్సాంలో ఆహార కొరత తీవ్రత

మే 1 నుంచి 14 వరకు ఆహారాందోళన

రాష్ట్ర కమ్యూనిస్టు సమితి నిర్ణయం: ఫెడరల్ రాష్ట్రం పనికిరాదని స్పష్టీకరణ

గౌహతి ఏప్రిల్ 23

అస్సాంలో మే 1వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఆహార ఆందోళనోద్యమాన్ని నడపాలని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది

అస్సాంలో ఆహార పరిస్థితి ఆందోళనకరంగా వుందని ఈ స్థితికి కారణం భూతమైన కాంగ్రెసు ప్రభుత్వ ఆహార విధానానికి వ్యతిరేకంగా ఈ ఆందోళనోద్యమాన్ని నడపవలసిన రాష్ట్ర సమితి తీర్మానించింది

రాష్ట్ర సమితి సమావేశం ఏప్రిల్ 18 నుండి 21 వరకు ఇక్కడ జరిగింది

మొత్తం ఆహార వాణిజ్యంపై తమకే చేయాలని సరఫరాదారులకు జి. ఎస్. టి. ఇన్‌స్టాయిలో అభిప్రాయ ఆహారసంబంధాలను నియమించాలని, మిల్లర్లవద్ద వ్యాపారులవద్ద వ్యవసాయ దారులవద్ద పప్పు ఆహార నిల్వలన్నింటిని స్వాధీనం చేసుకోవాలని సౌంధ ఉపయోగం నిమిత్తం వ్యవసాయ దారులుకానివారికి 50 ఎకరాల భూమిని వ్యవసాయ దారులకు 12 ఎకరాల భూమిని వదిలి పెట్టాలని కొంగ విల్పనను నిషేధించటం లాగే ఉత్పత్తిని ప్రారంభించాలని కార్యం కొనుగోలు ధరను క్వింటాలు 15 రు 24 లు గా నిర్ణయించాలని విమర్శిస్తూ సరఫరాదారులు ఆహార డీలర్లవద్దనూ చొక్కా కి ఏర్పాటు ప్రజలను అమ్మించాలని డిమాండ్ చేస్తూ కమ్యూనిస్టు సమితి తీర్మానించింది

ఫెడరల్ పథకంపట్ల పార్టీ వైఖరి

అస్సాంలో ఫెడరల్ రాష్ట్రంగా చేయడానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన పథకం కొండ ప్రాంతాల ప్రజల సమస్యను పరిష్కరించకపోగా పరిస్థితి మరింత క్లిష్టతరం చేస్తుందని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి విమర్శించింది

భాషాప్రయుక్త ప్రాతిపదికపై రాష్ట్రాలు ఏర్పాటు చేయాలనీ, రాజకీయ సౌలభ్యం భాష ప్రాతిపదికగా తీసుకోవాలని అన్ సర్ పరిధిలో భాగ గారోపంటి రాష్ట్రాల ఏర్పాటును మానా మసం పరచాలని రాష్ట్ర సమితి స్పష్టం చేసింది

అందరికీ ఆహారకరమైన పరిష్కారం కనుగొనడానికి అస్సాంలో కొండప్రాంతాల ప్రజల ప్రతినిధులతోను మైదానప్రాంతాల ప్రజల ప్రతినిధులతోను అఖిలపక్ష రౌండ్ టేబుల్ సదస్సు జరపాలని కమ్యూనిస్టుసమితి ప్రతిపాదించింది

శ్రీ సుఖాడియాచే 93 గురు శాసన సభ్యుల జాబితా

గవర్నరుకు సమర్పణ

జైపూర్ ఏప్రిల్ 23

రాజస్థాన్ శాసనసభ కాంగ్రెసు పక్ష నాయకుడు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా తన పక్షాన్ని బలపరుస్తున్న 93 గురు శాసన సభ్యుల పేర్ల జాబితాను రాష్ట్ర గవర్నరు శ్రీ హనుమంతయ్యకు నిన్న సమర్పించారు

శ్రీ కోకాకు సంయుక్తదళ సహకారం

రాజస్థాన్‌లో

జైపూర్, ఏప్రిల్ 23

రాష్ట్రపతి ఎన్నికకు ప్రతిపక్షాల ప్రతిపాదించిన శ్రీ కోకా సుబ్బారావును బలపరచడానికి రాజస్థాన్ సంయుక్తదళ్ ఏకగ్రీవంగా నిర్ణయించుకొన్నదని రాజస్థాన్ జనసంఘ అధ్యక్షులు శ్రీ సతీష్‌చంద్ర అగర్వాల్ చెప్పారు

రాష్ట్రపతితో శ్రీ కోకా సుబ్బారావు భేటీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 22

రాష్ట్రపతి ఎన్నికకు పోటీ చేస్తున్న శ్రీ కోకా సుబ్బారావు నిన్న రాష్ట్రపతి రాధాకృష్ణన్ కలుసుకొని మాట్లాడారు

రాయచూర్ తాలూకాలో కలరాసోకి 12 మంది మరణం

రాయచూర్ ఏప్రిల్ 23

రాయచూర్ తాలూకాలో అస్కిహాల్ మస్కి తాలూకాలో డేవర్‌గుడ్రా అంతోకలరా వ్యాధివల్ల 12 మంది పరిశీలకులని 10 మందికి వ్యాధి సోకిందని బి బి సి ఆర్థికుటుంబ నియంత్రణ కార్యాలయానికి అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది

రాయచూర్ పట్టణంలో కలరా యిప్పుడు వగా వుందని ఆరోగ్య పోట్ల పరిశీలకులు సంభవించాయని తెలుస్తున్నది

కేంద్రంలో ప్రత్యామ్నాయ మిశ్రమ ప్రభుత్వ కార్యక్రమానికి రూపకల్పన

కమ్యూనిస్టు పార్టీ చేస్తున్నదని శ్రీ యస్. కె. కృష్ణన్ ప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 22

ఇందిరాగాంధీ ప్రభుత్వం అత్యంత తీవ్రమైన రాజకీయ అస్థిరతను ఎదుర్కొంటున్నదని, బహుళ రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొన్నా ఆశ్చర్యంలేదని" కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ యస్ కె కృష్ణన్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ స్పష్టం చేశారు.

కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవటం తథ్యమని అన్నారు

ఈ పరిస్థితి దృష్ట్యా కేంద్రంలో ప్రత్యామ్నాయ మిశ్రమ ప్రభుత్వ స్థానంకు కమ్యూనిస్టుపార్టీ ఒక విధానాన్ని కార్యక్రమాన్ని రూపొందించుకుందని ఆయన తెలిపారు

ఈ రోజు యిక్కడ ప్రారంభమయిన పార్టీ జాతీయ సమితి చర్చనియాంశాలు గురించి పత్రికలవారికి వివరిస్తూ శ్రీ కృష్ణన్ ఈ విషయాన్ని తెలిపారు

కేంద్రంలో మౌలికప్రజాతంత్ర ప్రభుత్వం ఏర్పడాలని కమ్యూనిస్టుపార్టీ కోరుకున్నదని పేర్కొన్నారు.

కేంద్రంలో కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా ప్రజాస్వామిక ప్రభుత్వ స్థానంకు అవకాశమయిన ఎవరినీ కార్యక్రమాన్ని రూపొందించిన తర్వాత మిగతా ఎక్స పార్టీలతోనూ, ప్రజా సంఘాలతోనూ కేంద్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేవిషయమై కమ్యూనిస్టుపార్టీ చర్చించుకుంటుందని చెప్పారు

కాంగ్రెస్ స్వతంత్ర పార్టీల మిశ్రమ ప్రభుత్వ ఏర్పాటును జరిపే ప్రయత్నాలను కమ్యూనిస్టుపార్టీ వ్యతిరేకిస్తుందన్నారు

అటువంటి మిశ్రమ ప్రభుత్వం పేర్కొనటం అంటే మరో 20 సంవత్సరాలు కాంగ్రెస్ పాలన కొనసాగడానికి అవకాశం

యివ్వటమే కాగలదని చెప్పారు

ఉభయ కమ్యూనిస్టు పార్టీలమధ్య కార్యాచరణలో ఐక్యతా సాధనకు ఏ రకమైన చొరవ తీసుకోవాలనే విషయం గురించి జాతీయ సమితి చర్చించుకుంటుందని తెలిపారు

కేంద్రంలో ప్రభుత్వానికి సంబంధించిన భవిష్యత్ కార్యక్రమంపై మార్క్సిస్టుపార్టీతో ఏదైనా ఒక అవగాహనకు రావటానికి వీలవుతుందేమోనని కమ్యూనిస్టుపార్టీ ఎదురుచూస్తున్నదని అన్నారు

ఉభయ కమ్యూనిస్టుపార్టీల మధ్య ఐక్యత కావాలనే ప్రగాఢమైన ఇచ్ఛ పార్టీ కార్యకర్తలలోనూ శ్రేణులలోనూ పుందనీ ఎన్నికల ఫలితాలు ఈ వాంఛను బలపరిచాయని అన్నారు

ఈ విషయాన్నింటిపైనా జాతీయ సమితిలో చర్చలు జరుగుతాయనీ చర్చల ఆధారంగా సమగ్ర తీర్మానం రూపొందించబడుతుందని తెలిపారు

రాష్ట్రపతి ఎన్నిక

రాష్ట్రపతి ఎన్నిక విషయంలో కమ్యూనిస్టు పార్టీ వైఖరిలో మార్పు లేదనీ శ్రీ సుబ్బారావు అభ్యర్థిత్వాన్ని కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తున్నదని ప్రకటించారు

ఈ విషయమై పార్టీలో బేధాభిప్రాయం ఏమీ లేదని స్పష్టం చేశారు అందువల్ల ఆ విషయం గురించి జాతీయ సమితి చర్చ జరిపే అవసరం లేదని తెలిపారు

ఎన్నికల అనంతరం పరిస్థితి గురించి ఈ రోజు నుండి ప్రారంభమయిన జాతీయ సమితి సమావేశంలో చర్చ ప్రారంభం అయిందన్నారు

విశాలాంధ్ర

ముఖ్యమంత్రి ప్రగల్భాలు

విశాఖ పట్టణ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో తమపార్టీ అభ్యర్థి ప్రచార సభలో ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చేసిన వాగ్దానాలు, ఆపదమొక్కులు విచిత్రంగా వున్నాయి. ఏ రోటికాడ ఆపాట పాడే మోసగాడి మనస్తత్వాన్ని వేనోళ్ళ చాటుతున్నాయి

"తగు సమయం వచ్చినపుడు తగిన వాతావరణం ఏర్పడినపుడు ఆంధ్రకు ఉక్కు కర్మాగారం తప్పక" వస్తుందట. అది ఖచ్చితంగా విశాఖపట్నంలోనే నెలకొంటుందట.

అంతవరకు ప్రజలు ఓపిక పట్టాలట :

ఈ మాటలను నంగనాచి పలికి ముఖ్యమంత్రి వల్లించడంలో ఆంధ్రజాతికే అపచారం చేస్తున్నారు. సమయం రాకముందే వాతావరణంఏర్పడకుండానే ఆంధ్ర ప్రజలు తొందరపడ్డారనే ముఖ్యమంత్రి కూడా ఎంచుతున్నారా ?

సుబ్రహ్మణ్యం ఉక్కు మంత్రిగా వుండగా 1963-64 లోనే విశాఖ ఉక్కుఫ్యాక్టరీ స్థాపన విషయం వాగ్దానం జరిగింది. ఐదవ ఉక్కుఫ్యాక్టరీ స్థాపనకు విశాఖపట్నం అనువైనదని 1965 లో ఆంగ్లో అమెరికన్ నిపుణుల బృందం నిర్ణయించింది.

అంటే కొన్ని సంవత్సరాల పాటు ఆంధ్రప్రజలు ఓర్పుతోవేచి చూసారు, అంతేకాదు. ఆప్పటి నుంచి ఆంధ్ర ముఖ్యమంత్రిగా వుంటున్న బ్రహ్మానందరెడ్డి లోగడ ఎన్నోసార్లు విశాఖ ఉక్కుఫ్యాక్టరీ స్థాపనకు కేంద్రం సుముఖంగా వుందని చెప్పారు ప్రజలను నమ్మించారు.

అమృతరావు నిరశనదీక్ష సమయంలో కూడ ప్రధాని ఇందిరా గాంధీ తమకు మాట ఇచ్చిందని బ్రహ్మానందరెడ్డి ప్రగల్భాలు చెప్పారు. దీక్ష విరమించితే ప్రధాని బహిరంగ ప్రకటన చేసేందుకు అవకాశ మేర్పడుతుందని స్వయంగా నచ్చచెప్పి ఆపుచేయించారు.

కాని తద్విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వ ప్రకటన వెలువడింది ఆచరణలో నమ్మక ద్రోహం జరిగింది. ఇలా నమ్మించి మోసపుచ్చినందువల్లనే ఆంధ్రప్రజలు ఉద్రిక్తులయ్యారు. రాష్ట్రం నలుమూలలా అసమ్మతి ప్రదర్శనలు విరాట స్వరూపం ధరించాయి.

తిరిగి బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గమే శాంతి భద్రతల పేరుతో నిర్బంధశాసనాలనుప్రయోగించింది. ప్రజలపైకి సాయుధ పోలీసులను ఉసికొల్పింది. 32 తెలుగు బిడ్డల నిండు ప్రాణాలను బలిగొన్నది

బ్రహ్మానందరెడ్డి నమ్మక ద్రోహాన్ని విశాఖ ప్రజలింకా మరచిపోలేదు అప్పటి గాయాలు తెలుగు ప్రజల హృదయాలను ఇంకా కలచివేస్తూనే వున్నాయి.

ఏమీ ఎరుగని అమాయకుని వలె ప్రజలు ఓపిక పట్టాలని ముఖ్యమంత్రి హితోపదేశం చేయడం గాయంపై కారం చల్లినట్లుగా వుంది. కేంద్ర ప్రభుత్వ బెదిరింపులకు గుండె జారి, నిరాయుధులైన ప్రజలపై పోలీసు తుపాకుల్పులను ప్రేరేపించిన బ్రహ్మానందరెడ్డి పిరికితనం కలకాలం గుర్తుంటుంది.

"విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మంజూరు చేయకపోయినట్లయితే తన ప్రభుత్వం అక్కడ వుండబోదని" ముఖ్యమంత్రి విశాఖ సభలో చెప్పారు. "ఉక్కు ఫ్యాక్టరీని సాధించగలిగేది ఆంధ్ర ప్రభుత్వమేగాని కొలదిమంది ప్రతిపక్ష సభ్యులు మాత్రం కాదని" అంటూ బీరాలు పలికారు.

విశాఖ ఉక్కు ఉద్యమం సందర్భంలో ముఖ్యమంత్రి చేసిన వాగ్దానాలన్నిటికీ విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వ ప్రకటన వెలువడిన వెంటనే, ఏమాత్రం ఆత్మాభిమానం వున్నప్పటికీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా చేసేవారు అలా చేయలేకపోగా కేంద్ర ప్రభుత్వ తాబేదారుగాముఖ్యమంత్రి వ్యవహరించారు. అపుడు పిరికి పందగా వ్యవహరించిన పెద్ద మనిషే "కేంద్రం మంజూరు చేయకపోతే తన ప్రభుత్వమే అక్కడ వుండబోదంటే" ఎవరు నమ్ముతారు ? ఉక్కు ఫ్యాక్టరీని సాధించేది తన ప్రభుత్వమేగాని ప్రతిపక్షాలు కాదని కోతలు కోస్తే పాయిదా ఏముంది ? నాలుగేళ్ళ నుంచి ఉక్కు ఫ్యాక్టరీని బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గం ఎందుకు సాధించలేకపోయింది ? ప్రతిపక్షాలు అడ్డుపడ లేదుగదా !

ఆంధ్రలో కాంగ్రెసు మంత్రివర్గాల చేతగానితనానికి ప్రత్యక్ష నిదర్శనాలు ఎన్నో వున్నాయి సంగమేశ్వర ప్రాజెక్టుద్వారా కృష్ణా జలాలను దక్షిణానికి తరలించుకుపోయేందుకు జరిగిన కుట్రలో ఆంధ్ర కాంగ్రెసు మంత్రులూ భాగస్వాములే! ప్రతిపక్షాల ఆందోళన, ప్రజా ఉద్యమం వల్లనే ఆ కుట్ర భగ్నమయింది! నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం ఆమోదించవలసి వచ్చింది అలాగే కృష్ణానదిఆనకట్టదెబ్బతింటే ప్రజాందోళన ఫలితంగానే రెగ్యులేటర్ రోడ్ బ్రిడ్జి నిర్మాణం జరిగింది. గోదావరి రోడ్ బ్రిడ్జి విషయంలో కాంగ్రెసు మంత్రుల రెండు నాల్కల వైఖరి నేటికీ ప్రత్యక్ష నిదర్శనగా వుంది

అందుచేత తమ ప్రభుత్వం ఉక్కు ఫ్యాక్టరీనితెస్తే తెచ్చినట్లు లేకపోతే అంతా శూన్యమని బెదిరించడం కేవలం వితండవాదమే కాగలదు "తనకోడి, కుంపటి లేకపోతే తెల్లవారదనే" ముసలమ్మ హేతువాదంగానే తయారౌతుంది కాబట్టిబ్రహ్మానందరెడ్డి ఎన్నికల ప్రచారం విశాఖ ప్రజలను మభ్యపరచ జాలదు ఉక్కు ఉద్యమ వెల్లువ సందర్భంలో బ్రహ్మానందరెడ్డి నమ్మక ద్రోహానికి తగిన శాస్తిని ప్రజలు చేయగలరని విశ్వసించుతున్నాం.

ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిని ఓడించి, ఐక్యసంఘటన అభ్యర్థికి ప్రజలు దిగ్విజయం చేకూర్చగలరని ఆశించుతున్నాం

అమెరికా యుద్ధ నేరాలపై విచారణకు డిగోల్ అపరోధం

పారిస్. ఏప్రిల్ 23

వియత్నాంలో అమెరికా యుద్ధ నేరాలగురించి ప్రాన్సులో విచారణ జరపకుండా ప్రాన్సు అధ్యక్షుడు డిగోల్ జోక్యం చేసుకున్నట్లు తెలుస్తున్నది.

యుద్ధ నేరాల విచారణ ట్రిబ్యునల్‌లో సభ్యుడైన పారిస్ విద్యుత్ కళాశాల ప్రొఫెసర్ లారెంట్ షూర్జు నేడిక్కడ మాట్లాడుతూ ఫ్రెంచి బిరాగుమీద ఈ ట్రిబ్యునల్ విచారణ కార్యకలాపాలు జరపడానికి తాను వ్యతిరేకినని డీగోల్ జీన్‌నార్త్రే పాల్‌కు లేఖ రాశారన్నారు.

ఈ ట్రిబ్యునల్ మొదటి సమావేశం పారిస్‌కు దక్షిణంగా బసి.ఎస్ - మౌలిన్స్ మున్సిపల్ హాలులో ఈ నెల 21 వ తేదిన జరగవలసివుంది.

ఈ ట్రిబ్యునల్‌లోని ఒక సభ్యుడుఫ్రాన్స్ రావడానికి ఫ్రెంచిఅధికారులువీసానిరాకరించినందున జీన్‌పాల్‌సార్త్రే నిరసన తెలిపారనీ దానిపై డిగోల్ ఆయనకు లేఖ రాస్తూ ఈ విషయం తెలిపాడనీ ఆయన చెప్పారు.

హైఫాంగ్‌లో అమెరికా మారణకాండ

ఉత్తర వియత్నాం ఆరోగ్య మంత్రి వివరణ

హనోయ్. ఏప్రిల్ 23

హైఫాంగ్ రేవు పట్టణంపై గురువారం నాడు అమెరికా జరిపిన మారణకాండను గురించి ఉత్తర వియత్నాం ప్రజారోగ్య శాఖామంత్రి ఫామ్‌గాల్‌థాల్ నిన్న ఇక్కడ వివరించారు.

అమెరికా జరిపిన ఈ భూతుకదాడులలో హైఫాంగ్‌పొరుగున 44 మంది మరణించారు. 250 మంది గాయపడ్డారు. అని ఆయన వివరించారు.

అమెరికా అధికారులు నిన్న సైగాన్‌లో చెప్పినట్లుగా ఈ దాడులవల్ల హైఫాంగ్ నగరంలో పూర్తిగా విద్యుచ్ఛక్తి లేకుండాపోయిందనడం యథార్థంకాదని ఆయన చెప్పారు.

ఇదే పత్రికా సమావేశంలో హైఫాంగ్ నుండి వచ్చిన ఒక ప్రతినిధి మాట్లాడుతూ అమెరికా విమానాలు హైఫాంగ్‌లో ఒక సిమెంటు ఫ్యాక్టరీపైన, ఒక ఎనామిల్ ఫ్యాక్టరీపైనా బాంబులు వేశాయని చెప్పారు. అమెరికా తాను విద్యుత్ కేంద్రాలపై దాడిచేసినట్లుచెపుతున్నదని,కాని వాస్తవంగా జనసంకీర్ణం గలపట్టణ ప్రాంతాలలోని పారిశ్రామిక సంస్థలపైనే తనదాడులు కేంద్రీకరించిందని ఆయన అన్నారు.

మరొక ప్రశ్నకు ప్రజారోగ్యశాఖ మంత్రి సమాధానం చెపుతూ హైఫాంగ్‌లో విద్యుచ్ఛక్తికి అంతరాయం కలగ లేదన్నారు.

హైఫాంగ్ పట్టణానికి తూర్పున ఉన్న ఎనామిల్ ఫ్యాక్టరీపై అమెరికా విమానాలు అనేక బాంబులు, రాకెట్లు జరిపించి ధ్వంసం చేశాయన్నారు. ఈ ఫ్యాక్టరీ విద్యుత్ కేంద్రానికి దాపులో వున్నదన్నారు ఈ బాంబు దాడివలితంగా 4 గురు స్త్రీ కార్మికులతోసహా 7 గురు కార్మికులు మరణించారనీ, 250 మంది గాయపడ్డారనీ చెప్పారు.

పట్టణ పశ్చిమప్రాంతంలో వున్నసిమెంటు ఫ్యాక్టరీపై దాడినిగురించి తెలుపుతూ ఈ ఫ్యాక్టరీపైతం రెండవ విద్యుత్ కేంద్రం దాపులో వుందన్నారు. ఈ దాడిలో 14మంది ప్రజలు చనిపోయారనీ, 44 ఇండ్లు ధ్వంసమయ్యాయనీ చెప్పారు.

నిస్సైనిక మండలానికి దక్షిణంగా అమెరికా మెరైన్ సైనికులూ, దక్షిణ వియత్నాం జాతీయ విముక్తి సంఘటన బలగాలకూమధ్య జరిగిన పోరాటంలో 48 మంది విముక్తి సంఘటన సైనికులు మరణించినట్లు అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు నిన్న సైగాన్‌లో చెప్పారు.

మొన్న ఉదయం ఈ పోరాటం ప్రారంభమైందనీ, అమెరికన్ బలగాలకు, విమాన, శతఘ్నిదళాలు పైతం అండగా వచ్చాయనీ చెప్పారు. అయితే ఈ పోరాటంలో అమెరికా సైనికులు ఎంత మంది మరణించిందీ అతడు చెప్పలేదు

అమెరికా హెలికాప్టర్ కూల్చివేత

ఈ పోరాటంలో ఒక అమెరికా హెలికాప్టర్ కూల్చివేయబడిందని చెప్పారు.

అమెరికా యుద్ధ విమానాలు మొన్నఉత్తర వియత్నాంపై దాడులు జరిపి హనోయ్‌కి 40 మైళ్ళ దాపులోవున్న రెండు పెద్ద రైల్వే యార్డులపై బాంబులువేశాయని చెప్పారు.

అమెరికా యుద్ధ విమానాలు మొన్న మొత్తం 116 సార్లు ఉత్తర వియత్నాంపై దాడులు చేశాయనీ, 5 విమాన విధ్వంసక శతఘ్నిస్థావరాలను ధ్వంసం చేశాయనీ, 21 నావలను ముంచివేశాయనీ చెప్పారు.

నిస్సైనిక మండలానికి 170 మైళ్ళ దూరంలో వున్న నూనె గిడ్డంగులపై అమెరికా నౌకా దళం బాంబులు వేసిందని అన్నారు.

అదనపు శిస్తుచట్టం కింద వసూలు చేసిన అదనపు సొమ్ము ముదరా ఎగవేతకు ప్రభుత్వ ఆలోచన

తేది 14వ తేదీన రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు జూబిలీ హాలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ప్రతిపక్ష నాయకులు కొందరు, కాంగ్రెస్ శాసనసభ్యులు హాజరయ్యారు. సమావేశంలో ప్రభుత్వం వ్రాత మూలకమైన ఎట్టి ప్రతిపాదనలను పుంపలేదు. అదనపు శిస్తు చట్టంపై సుప్రీం కోర్టు యిచ్చిన తీర్పు దృష్ట్యా ఉత్పన్నమైన సమస్యను, ముఖ్యంగా ప్రభుత్వం రైతులకు ముదరా యివ్వవలసిన సొమ్మును గురించి. భవిష్యత్తులో భూమిశిస్తు విధానం ఎలా వుండాలనే సమస్య పైన, గ్రామాలూకా పరిపాలనా వ్యవస్థను గురించి సమావేశంలో చర్చింపటం జరిగింది. ముఖ్యంగా అదనపు సొమ్ము ముదరా గురించి ప్రభుత్వానికి సలహా యివ్వాలని శ్రీ వి. బి. రాజుగారు కోరారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చాల అధ్వాన్నంగా వుందని, ఈ సంవత్సరం ప్లానుకు కనీసం కేంద్రం యిచ్చే సహాయం 50 కోటు అయినా మిగిలేటటువంటి లేదని, ఇట్టి పరిస్థితులలో సుప్రీంకోర్టు ఆర్డరు వేసినట్లు దాదాపు 25 కోట్లు రైతులకు ముదరా ఇవ్వవలసి వస్తే ఆర్థిక పరిస్థితి మరింత తలకిందులవుతుందని, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిగా దెబ్బతింటాయని, అందువల్ల ఈ 25 కోట్లు రైతులకు ముదరాయివ్వకుండా 1962 నుండి అమలులోకి వచ్చేవిధంగానూ కోర్టు తీర్పులలో లేదనే తీసిన అభ్యంతరాలను దృష్టిలో వుంచుకొని మరొక విధంగా భూమిశిస్తును పెంచడం ఎలాగా అని ప్రభుత్వం ఆలోచిస్తోందని రెవెన్యూమంత్రిగారు చెప్పారు. ఈ అదనపు భూమిశిస్తుముదరా యివ్వవలసిన సొమ్ము విషయం ఏదో విధంగా పరిష్కారమయితే భవిష్యత్తులో భూమిశిస్తు విధానం ఎలావుండాలనే విషయమై ప్రభుత్వం అందరి సలహాలు తీసుకోడానికి సిద్ధంగా వుంది. స్వల్పాదాయాలు వచ్చేవారిపై భూమిశిస్తు లేకుండా చేయాలని ప్రభుత్వం కూడ ఆలోచిస్తోందని శ్రీ వి.బి. రాజుగారుచెప్పారు.

1962 లో రద్దుచేయబడిన చట్టాల విషయం

వర్షాల సందర్భంలో 1962 అదనపుశిస్తు చట్టం రాజ్యాంగ విరుద్ధమని, అది చెల్లనేరదని సుప్రీంకోర్టుతీర్పులో పేర్కొన్నందున, 1962 చట్టం మొత్తంగా రద్దయిందని, పై చట్టముద్వారా రద్దుచేయబడిన 5 చట్టాలు అమలులోకి వచ్చాయని ప్రభుత్వ న్యాయశాఖ అడ్వకేటు జనరల్ ఇదే అభిప్రాయం వెల్లడించారని శ్రీ రాజుగారు చెప్పారు. అంటే (1) 1957 ఆంధ్రప్రదేశ్ వల్లపు భూములపై అదనపు శిస్తు చట్టం. (2) 1957 ఆంధ్రప్రదేశ్ భూమిశిస్తు సర్‌చార్జి చట్టము (3) 1957 ఆంధ్రప్రదేశ్ వాణిజ్య సంస్థలపై ప్రత్యేక పన్నుచట్టం (4) 1954 మద్రాసు భూమిశిస్తు సర్‌చార్జి చట్టము (5) 1955 మద్రాసు భూమిశిస్తు అదనపు సర్‌చార్జి చట్టము 1962 నుండీ అమలులో వున్నట్లు ఈ చట్టముద్వారా రావలసిన పన్నులను 62 నుండి వసూలు చేసుకోడానికి ప్రభుత్వం హక్కు కలిగి వుందనీ, రెవెన్యూమంత్రి వాదన. 1962 కు పూర్వం ఆంధ్ర ప్రాంతములో రూపాయికి అర్థరూపాయి చొప్పున, తెలంగాణా ప్రాంతములో రూపాయికి 31 పైసలు చొప్పున పన్నులు వున్నాయి. 62 చట్టములో వీటిని తగ్గించి ఆంధ్ర ప్రాంతములో రూపాయికి 37 పైసలు, తెలంగాణాలో రూపాయికి 25 పైసలు చేయడం జరిగింది. ఇప్పుడు ఈ సెస్సురేటు పోయి, 62 కు పూర్వం వున్న సెస్సురేట్లు అమలులోకి వస్తాయని కూడ ప్రభుత్వం వాదిస్తోంది.

ప్రభుత్వం హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకొన్నది. సుప్రీంకోర్టు అప్పీలు తోసివేసింది. అంతేగాని 1962 మొత్తం చట్టం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పలేదు, కాబట్టి హైకోర్టు కొట్టివేసిన అదనపు శిస్తు చట్టంలోని 3, 4, 5 సెక్షనులు మాత్రమే రద్దయ్యాయని, అందువల్ల 62 చట్టముద్వారా రద్దుచేయబడిన చట్టాలు ఇప్పుడు తిరిగి విధం పొందలేవని ప్రతిపక్షాల తరఫున వాదించటం జరిగింది.

ప్రభుత్వం వాదిస్తున్నట్లు పై చట్టాలన్నీ అమలులోకివస్తే, వాటి ప్రకారం శిస్తులు వసూలు చేసుకోవచ్చుగదా అంటే, అలా అమలుజరపడంలో చాల చిక్కులున్నాయని రెవెన్యూమంత్రి చెప్పారు. వాణిజ్య పన్నుల చట్టాన్ని తీసుకొంటే దీని ప్రకారం గత 5 సంవత్సరాలకు ఇప్పుడు శిస్తు విధించడం ఎలా? కరణాలు, పట్వారీలు వ్రాసిన పైరువారి లెక్కలు కేవలం కాకిలెక్కలనే

శ్రీ వై. వి. కృష్ణారావు (యమ్ యల్. సి)

విషయం అందరికి తెలిసినదే, ఇట్టి లెక్కలపై ఆధారపడి రైతులపై శిస్తు విధించడం ఎలా సాధ్యమవుతుంది? ఇదొక చిక్కు.

రెండవచిక్కు ఈ చట్టప్రకారము, భూమిశిస్తుపై సర్‌చార్జి చట్ట ప్రకారము కూడ ప్రతిత్రైతుకు, ప్రతి సంవత్సరానికి ఎంతెంత శిస్తు, లేక సర్‌చార్జి వసూలుచేశారో లెక్కలు తేలాలి. రైతులకు నోటీసులు యివ్వాలి. అప్పీలు చేసుకోడానికి అవకాశముండాలి. అప్పీలు పర్యవసానం తేలిన తరువాత ఎన్ని వసూలు చేయాలి. ఈ కర్మకాండ అంతా ఎప్పుడు పూర్తిగాను ప్రభుత్వానికి వస్తు ఎప్పుడు వసూలుకాను?

ఈ చిక్కు ఇలా వుండగా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 1962 నుండీ అదనపు శిస్తు చట్టం ప్రకారం వసూలుచేసిన అదనపు మొత్తమెంత? 1962 కు పూర్వంవున్న శిస్తు ఎంత అని ప్రతి రైతుకు ప్రతి సంవత్సరానికి రెండు కాలాలు వేరువేరుగా తయారు చేయాలంటే అంతలు దిగివచ్చేంత పనికాదుంది. కరణం, పట్వారీలతోనే ఈ పని పూర్తిగాదు. అదనంగా ఎంతమంది సిబ్బందిని పెట్టాలి? ఎప్పుడు ఈ విషయమంతా తేల్చాలి? అనేది ప్రభుత్వానికొక చిక్కు సమస్యగా తయారయిందని రెవెన్యూ మంత్రి వివరించారు.

ప్రభుత్వ ఆలోచన

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అదనపు సొమ్ము ముదరా చూచుకొనేవెడ్డ లేకుండా ప్రభుత్వానికి దాదాపు 25 కోట్ల ఆదాయం నష్టంగాకుండా రక్షించుకోవడం ఎలాగా అని ప్రభుత్వం ఆలోచిస్తోంది. 1962 నుండి రద్దయిన చట్టాలు అమలులోకి వచ్చినా వాటి ప్రకారం శిస్తులు వసూలు చేయడం సాధ్యం కాదని చేసిన వాటివల్ల వచ్చే ఆదాయం సాలుకు 1½ కోట్ల కంటే మించక పోవచ్చు నని ప్రభుత్వ అంచనా. అదనపు శిస్తు చట్టం పోయినందువల్ల ఏడాదికి 7 కోట్లు నష్టం వస్తుంది. 1962 లో అదనపు శిస్తు చట్టం తెచ్చినప్పుడు ఆనాడు రద్దుచేస్తున్న 5 చట్టాల వల్ల వచ్చే ఆదాయాన్ని మినహాయించి అదనంగా 5 కోట్లు సాలుకు అదనపు ఆదాయం వస్తుందని ప్రభుత్వం చెప్పింది.దాదాపు 7½ కోట్లు వస్తుందని ప్రతిపక్షాలు చెప్పడం జరిగింది. తరువాత సంవత్సరాలలో రెవెన్యూ రికాంయం, వసూలు మొత్తాలనుచూస్తే అదనపు శిస్తుచట్టంద్వారా ప్రభుత్వానికి సొమ్ము 7½ కోట్లుదాకా అదనంగా వచ్చినట్లు స్పష్టమవుతోంది, అందువల్ల ప్రభుత్వం అంటున్నట్లు ఇప్పుడు ముదరా యివ్వవలసినసొమ్ము 25 కోట్లు నాకు దాదాపు 35 కోట్ల వరకు వుంటుందనీ నా అందనా. లెక్కలు సరిగా తేలితే ఈ విషయం బయట పడుతుంది

అదనపు శిస్తు చట్టంవల్ల పెరిగిన శిస్తులను గురించికాని, ముదరా యివ్వవలసిన అదనపు సొమ్మును గురించికాని ఆలోచించేటప్పుడు రెవెన్యూ లెక్కలలో మెట్ట భూములుగా నమోదయి, ప్రభుత్వ జలాశయాల క్రింద తరిసేద్యము చేయబడుతూ, నీటి తీరువా వేరుగా విధింపబడుతున్న భూములవిషయమై ఆలోచింపకపోలేదు. పల్లపు శిస్తులను పెంచడానికి చట్టాలు తెచ్చినప్పుడల్లా మెరక బాపతు పల్లం భూములపై నీటి తీరువా పెంచుకూ రావడం జరిగింది.

1957 వల్లపు భూములపై అదనపు శిస్తు చట్టం తెచ్చినపుడు వేరే జి. వో. ద్వారా నీటినీ తీరువారేట్లను నూటికి 50 వంతులు పెంచడం జరిగింది.

తిరిగి 1962 అదనపుశిస్తుచట్టం వచ్చిన తరువాత 1963 జనవరిలో నీటి తీరువా రేట్లను నూటికి నూరు వంతులు పెంచుకూ ఒక ప్రత్యేక జి. వో. ను ప్రకటించారు. అయితే ఇలా పెరిగిన తరువాత వరి పండించే భూములలో నీటితీరువా యు. 1 కి 15/- లు, దోసకలీ భూములలో యు. 1 కి 22.50 రూ పాయలు, నేర్పరు నీటితో పండించే మెట్టవంటలకు యు. 1 కి రు. 10 లకు మించరాదని ఒక పరిమితి పెట్టడం జరిగింది. ఈ తరగతి భూములపై 1371 ఫసలీలోనే దాదాపు కోటి రూపాయలు నీటి తీరువా వసూలయింది. ఈ పెంపకం తరువాత బహుశా ఇది ఏ రెండు కోట్లకో పెరిగివుంటుంది.

అదనపు శిస్తుచట్టం చెల్లనప్పుడు, దానిలో పెరిగిన శిస్తులకు అనుగుణంగా ప్రత్యేక జి. వో. ద్వారా పెంచిన ఈ నీటి తీరువా రేట్లు ఎలా చెల్లుతాయి. చట్టరీత్యా చెల్లని ఆ రేట్లను వసూలు చేయడం ఏ విధంగా న్యాయసమ్మత మవుతుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరుతున్నాను.

1962 నుండి శిస్తులు పెంచుతూ చట్టం తేవచ్చునా?

1962 నాటికి అమలులో నున్న రైత్వారి సెటిల్‌మెంటు రేట్లపై అన్ని తరగతుల భూములకు నూటికి నూరుపాళ్ళు శిస్తు పెంచుతూ చట్టం తేవాలని, దానిని 1962 నుండి అమలులోకి వచ్చే విధంగా చేయాలని, అలా చేస్తే సుప్రీం కోర్టు తీర్పు ద్వారా రైతాంగానికి ముదరా యివ్వవలసిన మైకం ముదరా యివ్వకుండా పెంచిన శిస్తుల కింద జమకట్టుకొనవచ్చునని. ఒకవేళ పీకొద్దిగానైనా యివ్వవలసిన్నే, ఆ సొమ్మును ముదరా ఇస్తామని రెవెన్యూ మంత్రి వాదించటం జరిగింది. ఏదో విధంగా రైతుకుముదరా యివ్వకుండా పుండాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యం.

అయితే యిక్కడ మరికొన్ని చిక్కులున్నాయి. అసలు ఇట్టి చట్టాన్ని తేవడానికి ప్రభుత్వానికి అధికారముందా? అట్టి చట్టం రాజ్యాంగ రీత్యా చెల్లుతుందా? 1967 లో ఒక పన్ను బిల్లు తెచ్చి, ఆ పన్ను 1962 నుండి అమలులోకి వస్తుందంటే అట్టి చట్టం ఎలా చెల్లుతుందనే ప్రశ్న ఉదయిస్తోంది, రేపు మరొక ప్రభుత్వం 1952 నుంచి అమలులో వుండే విధంగా ఒక పన్ను బిల్లును ఇస్తుపు ప్యాసు చేస్తానంటే అది హాస్యాస్పదంగా వుండదా?

ఆంధ్ర, తెలంగాణా రెండు ప్రాంతాలలోను 1962 నాటికి అమలులోనున్న భూమిశిస్తుపై అన్నితరగతుల భూములను ఒకేరీటున పన్నుపెంచితే, తెలంగాణాలోని తరిభూములపై అప్పటికే చాల హెచ్చురేట్లు వున్నాయి. కాబట్టి ఇప్పుడు పెరుగుదలవల్ల మరింత హెచ్చుగా పెరుగుతుంది.

ఈ విషయాన్ని గురించి కూడ ప్రభుత్వం ఆలోచించినట్లు కన్పించదు. తెలంగాణాలో చిన్న చిన్న చెరువుల క్రిందనున్న శిస్తులు 1962 చట్టం ద్వారా కొంతవరకు తగ్గాయి. మరి యిప్పుడు ఆ శిస్తులు పెరుగుతాయి. సమావేశంలో ఈ విషయాలన్నీ ప్రభుత్వ దృష్టికి తెచ్చాము. ప్రభుత్వ ప్రతిపాదనలు స్పష్టంగా కాగితంపై యిస్తేనేగాని వాటిపై మా అభిప్రాయం చెప్పడానికి వీలు లేదని స్పష్టం చేశాము.

రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవాలనే ఆదుర్దాతో ప్రభుత్వం తిరిగి ఏ విధంగానైనా భూమిశిస్తును పెంచాలనే ప్రతిపాదనలను విరమించుకోవాలని కోరుతున్నాను. రాష్ట్ర వనరులను పెంచుకోడానికి ప్రతిపక్ష నాయకులు చెప్పిన ప్రతిపాదనలను ప్రభుత్వం అమలుజరపడం ఉచితంగా వుంటుంది.

(14 వ తేదీ సమావేశంలో చర్చించబడ్డ ఇతర విషయాలనుగురించి మరో వ్యాసంలో వివరిస్తాను. వ్యాసకర్త).

'వియత్నాంకు మనమంతా కలిసి సహాయం చేద్దాం'

చైనా ప్రభుత్వానికి సోవియట్ పిలుపు

మాస్కో. ఏప్రిల్ 23

"ఉత్తరవియత్నాంసహాయానికి ప్రపంచ కమ్యూనిస్టు దేశాల ఐక్య కార్యాచరణతో చేతులు కలుపవలసినదని సోవియట్‌కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఆండ్రీ కిరిలెంకో నిన్న ఇక్కడ చైనాకు విజ్ఞప్తి చేశారు.

చైనాతోసహా సకల సోషలిస్టు దేశాలు ఐక్యంగా వియత్నాంకు సహాయ సహకారాలు అందిస్తే ఇప్పుడు అందేదానికన్న ఇంకా సమర్థవంతంగా వుండ" గలదని ఆయన అన్నారు.

తూర్పు జర్మనీ సోషలిస్టు యూనిటీపార్టీ మహాసభలో గత మంగళవారం లైప్జిగ్ ప్రసంగిస్తూ, చైనాకు ఇలాంటి విజ్ఞప్తినే చేసిన విషయం పాఠకులకు విదితమే

పోరాట రంగంలో వున్న వియత్నాం వీర ప్రజానీకానికి సహాయసహకారాలుఅందజేయడానికి చైనాతోసహా సోషలిస్టు దేశాలన్నింటితో విస్తృతమైన ఐక్య కార్యాచరణకు సోవియట్ ఎంపిస్తంగా వుందని కిరిలెంకో చెప్పారు.

మావో ముఠాచర్యల ఖండన

కమ్యూనిస్టు ఉద్యమం సాధారణ పంథాపై తీవ్రమైన దాడి కొనసాగిస్తున్న మావో ముఠా చర్యలను ఆయన ఖండించారు.

మార్క్సిజం - లెనినిజానికి ప్రత్యామ్నాయంగా మావో భావనలను చొప్పించడానికి చేసే యత్నం హాస్యాస్పదమని ఆయన చెప్పారు.

సోవియట్ శ్రామికవర్గ విప్లవాధి నేత లెనిన్ 87వ జయంతి సందర్భంగా నిన్న క్రెమ్లిన్ భవనంలో 6 వేల మందితో జరిగిన సభలో కిరిలెంకో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

ఉత్తర వియత్నాంలోని హైఫాంగ్ రేవు పట్టణప్రాంతంపై బాంబులు వేసి ధ్వంసం చేసిన అమెరికా సామ్రాజ్యవాదుల దుష్చర్యను ఆయన నిశితంగా ఖండించారు. ఈ దుష్చర్య సోవియట్‌పై ఆగ్రహావేశాలను కల్పించిందని ఆయన అన్నారు.

అమెరికా నాయకులు వియత్నాంలో తమ దురాక్రమణ యుద్ధాన్ని కొనసాగిస్తూనే సోవియట్‌తో సంబంధాలు అభివృద్ధి చేసుకోగలమని భావిస్తే అది పూర్తిగా తప్పేనని అవుతుందని ఆయన హెచ్చరించారు.

ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభ ఆవశ్యకత

తూర్పుజర్మనీ కమ్యూనిస్టు మహాసభలో పునరుద్ఘాటన

('విశాలాంధ్ర' విలేకరి)

బెర్లిన్, ఏప్రిల్ 22

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభను ఏర్పాటు చేయాలని తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ కోరుతున్నదని పొలిట్‌బ్యూరో సభ్యులు ఎరిచ్‌హోనెకర్ తమ పార్టీ నవ్వత్ప మహాసభలో నివేదిక సమర్పిస్తూ పక్కాణించారు.

చైనా కమ్యూనిస్టుపార్టీలోని మావోయిజం, అగ్రరాజ్య జాతీయ దురహంకార దోరణిని ప్రదర్శిస్తూ, ఉత్తర వియత్నామ్‌పై అమెరికా తన దురాక్రమణను తీవ్రతరం చేయడానికి ప్రోద్బలం చేకూర్చుతున్నదని. కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని హాని తెచ్చిపెట్టుతున్నదని ఆ నివేదికలో విమర్శించారు.

హామాక్షర్(బ్రదేశ్‌లో మంత్రుల సంఖ్యను కనుకి హెచ్చించారు.

సోపలిజం ఆవశ్యకత

బెంగాల్ ముఖ్యమంత్రి అజయ్ ముఖర్జీ వివరణ

అరంబాగ్ (హుగ్లీ) ఏప్రిల్ 23

దేశంలో ప్రజాతంత్ర సోషలిజం స్థాపించడానికి బెంగాల్ ఐక్య సంఘటన ప్రభుత్వం ప్రతిజ్ఞబూనిందని, ఇందుకు అనుగుణంగా కార్యక్రమాన్ని అమలు జరుపుతున్నదని ముఖ్యమంత్రి శ్రీ అజయ్ కుమార్ ముఖర్జీ నిన్న ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రకటించారు.

శ్రీ అజయ్ ముఖర్జీ అరంబాగ్ నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి పి. సి. సేనను ఓడించి, శాసనసభకు ఎన్నికయ్యారు. ఆయన ముఖ్యమంత్రి పదవిని స్వీకరించిన పమ్మట ఈ నియోజకవర్గానికి రావడం ఇదే మొదటిసారి.

ప్రజల సహకారంతో సోషలిస్టు కార్యక్రమాన్ని అమలుజరిపితే, పేదాకరమైన సమస్యలనేకం విరగడై పోగలవని ఆయన వక్కాణించారు.

ఈ ప్రాంతంలోని చిన్న రైతులు 300 మణుగుల ధాన్యాన్ని, ధాన్యాన్ని ప్రభుత్వానికి అందజేయడానికి ముందుకు వచ్చారని ఆయన వెల్లడించారు.

ఐ. రా. స. జనరల్ అసెంబ్లీ ప్రారంభం

నైరుతిఆఫ్రికా, తదితర సమస్యలపై చర్చకు

న్యూయార్క్, ఏప్రిల్ 22

తెరవెనుక తర్జన భర్జనల పర్యవసానంగా ఐ. రా. స జనరల్ అసెంబ్లీ, ప్రత్యేక సమావేశం నిన్న ఒక గంట ఆలస్యంగా ప్రారంభమయ్యింది.

ఈ సమావేశంలో ఏ ప్రధాన సమస్యా పరిష్కారం కాదని దౌత్యవర్గాలు భావిస్తున్నాయి.

సాయంత్రం 4 గంటలకు సమావేశం ప్రారంభమయింది.

నైరుతి ఆఫ్రికా సమస్యనుగాని, శాంతి రక్షణ సమస్యనుగాని జనరల్ అసెంబ్లీ పరిష్కరించలేకపోతే ఆఫ్రికాలో ఉద్రిక్తత పెరగగలదని భావిస్తున్నారు.

అఫ్ఘనిస్థాన్ ప్రతినిధి సమావేశం అధ్యక్షులుగా తిరిగి ఎన్నికయ్యారు.

నైరుతి ఆఫ్రికా సమస్య సోవియట్ వర్సుకు వస్తుంది. బ్రిటన్, తదితర పశ్చిమ యూరప్ దేశాలు ఈ చర్చకు సుముఖంగా లేవు.

సోవియట్ యూనియన్, అమెరికా దేశాల ప్రతినిధులు యీ రోజు చర్చలు జరిపారు. అయితే పర్యవసానం తెలియలేదు.

అమెరికాలో తుఫాను భీభత్సం

60 మంది మృతి ; లక్షలాది ఇండ్లు ధ్వంసం

చికాగో, ఏప్రిల్ 23

అమెరికా మధ్య పశ్చిమ ప్రాంతంలో మొన్న ప్రచండమైన తుఫాను వీచిన ఫలితంగా 60 మంది మరణించారు,1500 మందికి పైగా గాయపడ్డారు.

చికాగో శివారు ప్రాంతమైన ఒక్లాన్ ప్రాంతంలో ఈ తుఫాను ప్రచండ వేగంతో విజృంభించింది. ఈ ప్రాంతంలో 24 మంది మరణించారు. అనేక ఇండ్లు ధ్వంసమయ్యాయి. ఈ ప్రాంతంలో లూటీలు, దొంగతనాలు జరగకుండా చూడటానికి ఈ ప్రాంతాన్నంతా ఇతర ప్రాంతం నుండి యేరు చేసినట్లు ప్రకటించారు.

దోపిడీ చేయడానికి వచ్చినవాడు కనిపించినచోటనుగాల్చి మసిచేయమని ఆదేశాలు ఇవ్వబడ్డాయి.

ఈ ప్రాంతంలో ప్రతి మూలలో మూకాపలా ఏర్పాటు చేయబడింది.

తుఫాను మూలంగా పడిపోయిన భవనాల శిథిలాల నన్నింటినీ తొలగిస్తే ఒక్లాన్ ప్రాంతంలోనే వందమంది మరణించి వుంటారని అధికారులు చెపుతున్నారు.

చికాగోకు నైరుతిగా 65 మైళ్ళ దూరంలో వున్న బెల్‌విదేశీ పట్టణంకూడా తుఫాను మూలంగా తీవ్రంగా దెబ్బతిన్నది. ఈ పట్టణంలో మృతులసంఖ్య 20 కి చేరింది.

ఈ తుఫాను మూలంగా సంభవించిన కురిసిందని, అనేక ప్రాంతాల్లో విద్యుచ్ఛక్తి తీగలు తెగిపోయి అగ్ని ప్రమాదం సంభవించాయని ఫలితంగా లక్షమంది రెండు లక్షల వరకూ ఇండ్లుధ్వంసమై వుండవచ్చునని అధికారులు చెప్పారు.

హార్వార్డ్ ఇన్సులయన్ ప్రాంతంలో స్కూలు పిల్లలు వెళుతున్న బస్సుపై పిడుగు పడిన ఫలితంగా అనేక మంది బాలలు తీవ్రంగా కాలిపోయారు. వీటిలో 23 గురిని ఆస్పత్రికి చేర్చారు.

గ్రీసులో నిషేధాజ్ఞలు కొంత సడలింపు

రోమ్, ఏప్రిల్ 22

వక్రవర్తి మద్దతుతో గ్రీస్‌లో ఏర్పడిన మితవాద సైనిక ప్రభుత్వం ఈరోజు కొన్ని నిషేధ ఉత్తర్వుల్ని సడలించింది.

అటార్నీ జనరల్ కాన్‌స్టాన్‌టిన్ కొరియస్ నాయకత్వాన నిన్న నూతన ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసింది.

ఈ రోజు రాత్రి 1 గంటవరకు ప్రజలు ఏథెన్స్ వీధుల్లో తిరగ వచ్చునని సినిమా థియేటర్లు మామూలుగా నడుస్తాయని ప్రభుత్వం ప్రకటించింది.

ఈరోజు ఉదయం ఏథెన్స్ విమానాశ్రయం వద్ద కాల్పులు జరిగాయని వినయన్నా వెళుతున్న ప్రయాణీకులొకరు రోమ్‌లో చెప్పారు.

జాన్సన్ వద్దకు శాంతి రాయబారం

న్యూయార్క్, ఏప్రిల్ 21

అమెరికా చేబట్టిన వియత్నాంసమస్య మూకుమ్మడి హత్యావిధానానికి స్వస్తి చెప్పాలని వియత్నాంలో యుద్ధానికి స్వస్తిచెప్పే నిమిత్తం ఏర్పడిన సంస్థ నిర్మాతలు నేడు అధ్యక్షుడు జాన్సన్‌ని కలుసుకొని ఒక విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్, ఏప్రిల్ 23

కాంగ్రెసు అభ్యర్థులను ఓడించి, శాసన సభలకు, లోక్‌సభకు ఎన్నికైన వారందరు రాష్ట్రపతి ఎన్నిక సమయంలో ప్రతిపక్షాలు నిలబెట్టిన శ్రీ కోకా సుబ్బారావుకు ఓటు వేయడం విశ్వాస ద్రోహమనీ, అలాచేస్తేనే వారు తమను ఎన్నుకొన్న ఓటర్ అభిప్రాయాన్ని పాటించగల్గినవారు కాగలరని వక్రాణించి శాసన సభ్యులు శ్రీ ఎమ్. వి. రామనరావు ఒక ప్రకటన చేశారు.

గ్రీసులో సైనిక తిరుగుబాటు

ప్రధాని వివరణ

ఏథెన్సు, ఏప్రిల్ 23

గ్రీసులో మొన్న జరిగిన తిరుగుబాటు ఎలాంటి రక్తపాతం లేకుండానే జరిగిందని గ్రీసు ప్రధాని కాన్‌స్టాంటన్ కొలియాస్ నిన్న సాయంత్రం ఇక్కడ పాత్రికేయులతో చెప్పారు.

ఈ తిరుగుబాటు సందర్భంగా కేవలం ఇద్దరు మాత్రమే మరణించారనీ, అందులో ఒకరు తనకిచ్చిన ఆదేశాలను పాటించనందుకు తంపివేయ బడ్డాడని, మరొకరు పొరపాటున తుపాకీ తూటా తగిలి మరణించాడనీ అన్నారు.

గ్రీసుదేశమంతటా పూర్తిగా శాంతిభద్రతలు వున్నాయని ఆయన చెప్పారు.

ఈ తిరుగుబాటు సందర్భంలో దేశంలో 8 వేల మందిని అరెస్టు చేసినట్లు విదేశీ పత్రికలలో వచ్చిన వార్తలు పూర్తిగా తప్పనీ, ప్రభుత్వ ప్రెస్ అధికారి నికోలాస్ సార్‌మాస్ ప్రకటించారు. దేశంలో ఎక్కడా ప్రతిఘటన అనేదే లేదని ఆయన చెప్పారు. దేశంలో అరెస్టులు జరిగిన మాట వాస్తవమేనని అయితే చాల తక్కువ సంఖ్యలో అరెస్టులు జరిగాయని ఆయన అన్నారు.

ఆపద్ధర్మ ప్రభుత్వ ప్రధాని ఏనాయోటిస్ కానెల్లో - పౌలస్‌ను, రక్షణ మంత్రి ఎనాయోటిస్ సపాల్ గోరస్‌ను అరెస్టు చేసిన విషయం యథార్థమేనని ఆతడు ధృవీకరించారు. వారి గతజీవితంతో ప్రభుత్వానికి నిమిత్తం లేదనీ, ప్రస్తుతం దేశంలో వారు ఏమైనా ప్రమాదం తెచ్చి పెడతారా లేదా అనేదే ప్రభుత్వం దృష్టిలోకి తీసుకొంటుందన్నారు. వీరు ప్రమాదకారులనీ భావిస్తే ప్రత్యేక కోర్టు నివారించి శిక్షిస్తుందన్నారు.

నూతన ప్రభుత్వం పూర్తిగా హస్తగతం చేసుకొన్న విమ్మట గ్రీసు రాజు కాన్‌స్టాంటిన్ జాతి నుద్దేశించి ప్రసంగిస్తారన్నారు.

యాత్రికుల కథనం

గ్రీసులో జరిగింది "శాంతియైన విప్లవం"అని ప్రపంచ ప్రఖ్యాత టైజీకుడు యోహాన్ మెనూహిన్ లండన్ విమానాశ్రయంలో చెప్పారు.

ఆయన ఏథెన్స్ నుండి నడుచుకుంటూ లండన్ వచ్చారు. గ్రీసులోసైనిక తిరుగుబాటు జరిగిన తర్వాత ఏథెన్సు నుండి వచ్చిన మొదటి ప్రయాణీకుడు ఆయన, గ్రీసులో విప్లవం అంటే అదో ప్రజావెల్లువలాటిది కాదని ఆయన అన్నారు.

ఇదే విమానంలో లండన్ చేరిన లేబర్ పార్టీ పార్లమెంటు సభ్యుడు మాట్లాడుతూ గురువారం రాత్రి తుపాకీ కాల్పులు వినిపించాయని తాను నివసించిన హోటల్ కప్పుమీద ఒక మర తుపాకీ ఆయుధాలనీ చెప్పారు.

ఆ విమాన చోదకుడు మాట్లాడుతూ గ్రీసులో తిరుగుబాటు జరిగిన 10 నిమిషాలకు తమ విమానం ఏథేన్సు చేరిందని, అప్పటికే సైనికబలగాలు, టాంకులతో విమానాశ్రయం చుట్టుముట్టవున్నాయని చెప్పారు.

ఈ సన్నివేశాలను పోలీసీసిన యాత్రికులవద్దనుండి ఆ పోలీసులన్నీ స్వాధీనం చేసుకోబడినట్టు చెప్పారు.

పాక్ ప్రజలపై అయూబ్ ఖాన్ నియంతృత్వం

సిలన్ డైలీ న్యూస్ సంపాదకీయం

కొలంబో, ఏప్రిల్ 22

"పాకిస్తాన్ ప్రజలపై అధ్యక్షుడు అయూబ్ ఖాన్ క్రమేణా తన అధికారాన్ని పటిష్టం చేసుకుంటున్నారు. ఆ రోజు కారోజు ప్రజల స్వేచ్ఛ నన్నగిల్లిపోతోంది. పాకిస్తాన్‌లోని వార్తా పత్రికల సంపాదకులు అనేకమంది పాక్ పాలకుల నిరంకుశత్వానికి బాధ పడుతున్నారు. అయూబ్‌ఖాన్ ప్రభుత్వం పై ప్రభువులతోలగిపోయిన అనేకమంది, పౌరులు తమ స్వేచ్ఛ అణచివేయబడుతున్న విషయం బయటికి చెప్పకుండా నిర్బంధం విధించబడింది. ఒక మనిషి చేతులో క్రమేణా అధికారం కేంద్రీకృతం కావడంతో పై విధంగా జరగక తప్పదని భావిస్తున్నాను."

పలుకుబడి కలిగిన సింహళ పత్రిక సిలన్ డైలీ న్యూస్‌పై ఆంక్షలను నేడు సంపాదకీయంలో బయట పెట్టింది.

పాకిస్తాన్‌లో ముస్లింలీగ్‌కు చెందిన గ్రేస్ గార్డులు అయూబ్‌ఖాన్ సూక్తులుకల పుస్తకాన్ని చేతితో పూపుతున్న పోటోలను నిన్న పై పత్రికలలో ప్రచురించారు. దక్షిణ చైనాలో మెనింజైటిస్ అంటు వ్యాధి వ్యాపించి ఏడం అదే విధమైన వ్యాధి కరాచీలో కూడా వచ్చినందుకు నిన్న పత్రిక సంపాదకీయం వ్రాసింది.

చైనాలో జరుగుతున్న సాంస్కృతిక విప్లవం కారణంగానే అక్కడ మెనింజైటిస్ వచ్చిందనీ, అట్టి సాంస్కృతిక విప్లవంలో పాల్గొనకపోయినప్పటికీ కరాచీలో కూడా మావో భావనల ప్రభావంవల్ల మెనింజైటిస్‌కు గురై కొంత మంది చనిపోయారనీ ఆ సంపాదకీయంలో వ్యాఖ్యానించాడు.

పాకిస్తాన్‌లో తమ స్వాతంత్ర్యం పూర్తిగా కోల్పోవడానికి ముందుగానే అక్కడి ప్రజలు, సంస్థలు, పత్రికలు అక్కడ జరుగుతున్న విషయాలను వెలుగులోకి తీసుకురావాలనీ, అందువల్ల అయూబ్ నియంతృత్వ వర్గాలనుండి పాక్ ప్రజలు బయటపడ్డానికి మార్గంలభిస్తుందనీ విజ్ఞప్తి చేసింది.

సర్వేయర్-3 చే కొన్నిరోజులపాటు చంద్రో పరితలంపై భూసార పరీక్ష

వాషింగ్టన్, ఏప్రిల్ 23

అమెరికా సర్వేయర్-3 రోదసీనౌక అనేక రోజులపాటు చంద్రోపరితలంపై భూసార పరిశోధన కార్యక్రమాలు కొనసాగిస్తుందని అమెరికా రోదసీ శాస్త్రవేత్తలు నిన్న ఇక్కడ చెప్పారు.

ఈ రోదసీనౌక జరిపిన త్రిపక్షక కార్యక్రమం టెలివిజన్‌పై స్పష్టంగా కనిపించింది. ఇది త్రిపక్షిత మొదటి కంచకం మూడు అడుగుల పొడవు, అడుఅంగుళాల లోతు వుంది.

మానవచోదిత అంతరిక్ష నౌక చంద్రోపరితలంపై కాలూనవచ్చునని ఈ ప్రయోగం ఇదివరకే రుజువు చేసింది.

ఈ రోదసీనౌకను ఆవరించిన యంత్రం చంద్రో పరితలంపై కంకర రాళ్ళనూ, మామూలు రాళ్ళను సేకరించి వాటిభారాన్ని పైకం కొలుస్తుందట.

గత సంవత్సరం డిశంబరులో సోవియట్ యూనియన్ ప్రయోగించిన లూనా - 13 చంద్రోపరితలంపై దిగి భూసారాన్ని పరీక్షించిన విషయం పాఠకులకు విదితమే.

ఉత్తర వియత్నాం సైనిక బారకాసులపై అమెరికా బాంబులు

వైగాన్, ఏప్రిల్ 23

చైనా సరిహద్దుకు 10 మైళ్ళ దూరంలో గల ఉత్తరవియత్నాం బారకాసులపై అమెరికా యుద్ధ విమానాలు నిన్న ఉదయం దాడి చేసి బాంబులు వేశాయనీ, దాని ఫలితంగా ఆ ప్రాంత మంతా దట్టమైన పొగ మేఘాలు ఆవరించాయని అమెరికా సైనిక ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు. ఈ దాడి అనంతరం కూడా ఆప్రాంతంలో ఇంకా పేలుళ్ళు వినిపిస్తున్నాయని చెప్పారు.

హైఫాంగ్ రేవుకు ఈశాన్యంగా 102 మైళ్ళ దూరంలో ఈ సైనిక బారకాసులు ఉన్నాయన్నారు.

బెంగాల్‌లో 46 లక్షల కార్మికులకు అధిక వేతనాలు: మంత్రి శ్రీ సుబోధ్ బెనర్జీ వెల్లడి

గౌహతి, ఏప్రిల్ 23

పశ్చిమ బెంగాల్ వామపక్ష ప్రభుత్వం కనీస వేతనాల చట్టం క్రింద వేతన పునర్వ్యవస్థీకరణ చర్యలు గైకొన్నదని, దాని ఫలితంగా 46 లక్షలమంది కార్మికులు లాభం పొందగలరని పశ్చిమ బెంగాల్ కార్మిక మంత్రి శ్రీ సుబోధ్ బెనర్జీ నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో వెల్లడించారు

13 ప్రభుత్వ సంస్థలను పునర్నిర్మించామని, రెండు నెలలోపు కనీస వేతనం పెంపుదలకై నివేదికలు పంపించాలని ఆదేశించామని ఆయన తెలిపాను.

కాజువల్ లేబర్, కాంట్రాక్టు లేబర్ పద్ధతులను రద్దుచేయడానికి అవసరమైన శాసనాలను తన ప్రభుత్వం తెస్తున్నదని ఆయన వివరించారు.

సోషలిస్టు యూనిటీ సెంటర్ 17 వ వార్షికోత్సవ సందర్భంలో శ్రీ సుబోధ్‌బెనర్జీ నిన్న ఇక్కడకు వచ్చారు.

బెంగాల్‌లో పరదల నివారణకు బృహత్తర పథకం

కలకత్తా, ఏప్రిల్ 22

ఉత్తర బెంగాల్‌లోని నడుమ వరదలను నివారించి, లక్షలో ఇరిగేషన్ వనరులను అభివృద్ధిపర్చడానికి ఐక్యసంఘటన ప్రభుత్వం, బృహత్తర పథకాన్ని తయారు చేసిందని, బెంగాల్ రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ విశ్వనాథముఖర్జీ యీ రోజు పత్రికలవారికి చెప్పారు.

ఉత్తర బెంగాల్ జిల్లాలో పర్యటించి తిరిగివచ్చిన అనంతరం శ్రీ ముఖర్జీ ఈ విషయాన్ని కలకత్తాలో ప్రకటించారు.

వివిధ దశలో అమలు జరిగే ఈ పథకానికి 200 కోట్లు ఖర్చు కాగలదని శ్రీ ముఖర్జీ చెప్పారు.

ఈ పథకం అమలుకు కేంద్రం నుండి కొంత సాయాన్ని బెంగాల్ ప్రభుత్వం కోరవచ్చునని తెలుస్తోంది.

కార్మికులచే రేయన్ సిల్కు ఫ్యాక్టరీ దగ్ధం

లే ఆఫ్ ప్రకటించిన యజమానులపై ప్రతీకారం

రాక్‌కోట, ఏప్రిల్ 22

పెరివాల్‌లో వున్న ఒక రేయన్ ఫ్యాక్టరీకి కోపోద్రిక్తులైన కార్మికులు నిప్పు అంటించిన కారణంగా, కోటిరూపాయలు పైగా నష్టం సంభవించిట్లు రాక్‌కోట్‌కు అందిన సమాచారం బట్టి తెలుస్తోంది. పెరవాల్ యిక్కడికి 120 మైళ్ళదూరంలో వుంది.

ఫ్యాక్టరీ మేనేజమెంటు లే ఆఫ్ ప్రకటించటంతో ఉద్రిక్తులయిన యెయ్యిమంది కార్మికులు ఈవర్యకు పూనుకున్నట్లు తెలుస్తోంది.

కొద్దికాలం క్రితం పోర్ బందర్ నుంచి మేనేజిమెంటు 11 మంది కూలీలను తీసుకువచ్చి పనిలో చేర్చింది. ఈ చర్య స్థానిక కార్మికులకు కొంత కోపం తెప్పించింది.

జనాగాఢ్‌నుంచి అదనపు పోలీసు బలగాలను రప్పించారు. 50 మంది రాష్ట్ర రిజర్వు పోలీసులు ఈ సందర్భంలో అరెస్టు చేశారు.

సోవియట్ సాయంతో కేరళలో వ్యవసాయ క్షేత్రం

వ్యవసాయమంత్రి శ్రీ గోవిందన్ నాయర్ వెల్లడి

తిరువనంతపురం, ఏప్రిల్ 23

సోవియట్ యూనియన్ సహాయంతో కేరళలో పదివేల ఎకరాల ప్రభుత్వ వ్యవసాయక్షేత్రాన్ని మూరలోగర్ వ్యవసాయ క్షేత్రం సమీపంలో స్థాపించగలమని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎమ్. ఎన్. గోవిందన్ నాయర్ (కమ్యూనిస్టు) నేడిక్కడ వెల్లడించారు.

దేశంలో సోవియట్ సహాయంతో ఇలాంటి వ్యవసాయ క్షేత్రాలు నెలకొల్పబడుతున్నాయి. వీటిలో ఒక దానిని కేరళకు కేటాయించడానికి కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ సమ్మతించారని శ్రీగోవిందన్‌నాయర్ వివరించారు.

సోవియట్ నిపుణులు త్వరలోనే కేరళకు వచ్చి, స్థల నిర్ణయం చేస్తారని ఆయన తెలిపారు.

ఈ వ్యవసాయ క్షేత్రానికి అవసరమైన భూమిని కేరళ ప్రభుత్వమూ, యంత్రాలను, ఇతర పరికరాలను సోవియట్ ప్రభుత్వం సమకూర్చుతాయి.

పవర్ టిల్లర్ల ఫ్యాక్టరీ

చేతితో నడిపే పవర్ టిల్లర్లను ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీని కేరళలో స్థాపించ వానికి ఒక సిట్టుబడి దారుగు ముందుకు వచ్చాడని. చిన్న కమతాలుగల కేరళ వంటి రాష్ట్రంలో ఇలాంటి యంత్రాలుబాగా ఉపయోగకరంగా వుంటాయని శ్రీ గోవిందన్‌నాయర్ వివరించారు.

జపానులో ఇలాంటి పవర్‌టిల్లర్లను తయారుచేశారని, దీనినిమనదేశంలో తయారు చేస్తేరు. మూడు నాలుగు వేలలో రైతులకు సరఫరా చేయవచ్చునని దీనితో రోజుకి రెండు మూడు ఎకరాల భూమి దున్నవచ్చునని ఆయన తెలిపారు.

కేరళలో ఆహారోత్పత్తిని త్వరితంగా పెంచడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించాలన్న యోచన కలదని, ఈ ఉపసంఘంలో వ్యవసాయ, ఇరిగేషన్ అర్థిక, అటవీశాఖ మంత్రులు సభ్యులుగా వుంటారని ఆయన ప్రకటించారు.

కేరళలో భూసర్వే అలసంబంధ సరిహద్దు నకు నిపుణుల బృందాన్ని పంపవలసిందిగా తాను భారత వ్యవసాయ పరిశోధన సమితి వారిని కోరానని ఆయన అన్నారు.

ప్రధాని కుమారునికి అపరేషన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 23

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కుమారుడు శ్రీ రాజీవ్ గాంధీకి నేడు పవర్‌జంక్షన్ ఆసుపత్రిలో అపెండిసైటిస్ (పేగుపురోగానికి) ఆపరేషన్ చేశారు. శ్రీ రాజీవ్ క్షేమంగా వున్నారు. ఈ ఆపరేషన్ జరిగేటప్పుడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అనుమత్రలోనే వున్నారు అని అధికారులు చెప్పారు.

పాత భువనేశ్వర్‌లో బాష్పవాయు ప్రయోగం

ఉద్రిక్త పరిస్థితి

భువనేశ్వర్, ఏప్రిల్ 23

పాత భువనేశ్వర్ పట్టణంలో పెద్ద ప్రజా సమూహాన్ని చెదరగొట్టడానికి గత రాత్రి పోలీసులు 12 బాష్పవాయువు తూటాలను పేల్చారు.

'అశోకాష్టమి' పండుగ సందర్భంగా రథోత్సవం జరుగుతుండగా, లింగరాజ్ దేవాలయంవద్ద ఒక నిషిద్ధరాలిని ఇద్దరు వ్యక్తులు అల్లరి చేయ ప్రయత్నించగా, మఫ్టీలో వున్న పోలీసు వారిద్దరినీ అరెస్టుచేసి, పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్ళారు. దానితో పెద్ద ప్రజాసమూహం పోలీసుస్టేషన్‌ను ముట్టడించి, రాళ్ళుపువ్వారని పోలీసు అధికారుల కథనం.

రెచ్చిపోయిన ఆ ప్రజాసమూహాన్ని చెదరగొట్టడానికి బాష్పవాయువు ప్రయోగించక తప్పలేదని పోలీసు అధికారులు అంటున్నారు. తాము ప్రజలపై లాఠీఛార్జీ జరపలేదని కూడా పోలీసు అధికారులు అంటున్నారు.

అయితే చికిత్సకోసం ఆసుపత్రిలో చేర్చబడినవారి వంటిపై లాఠీదెబ్బలు కలవని డాక్టర్లు ప్రకటించారు.

పాత భువనేశ్వర్‌లో పరిస్థితి ఇప్పుడు ఉద్రిక్తంగా వుంది. కటక్ నుంచి అదనపు బలాలను భువనేశ్వర్‌కు తరలిస్తున్నారు.

వారణాసి కాల్పులలో గాయపడిన వ్యక్తి మృతి

వారణాసి, ఏప్రిల్ 23

మొన్న మొహర్రమ్ జరిగింపు సందర్భంగా వారణాసిలోని హనుమాన్ సాదక్ మొహల్లా ప్రాంతంలో జరిగిన పోలీసు కాల్పులలో గాయపడినవారిలో ఒకరు నిన్న ఆసుపత్రిలో మరణించారు. దీనితో ఈకాల్పులలో మృతుల సంఖ్య ముగ్గురికి పెరిగింది.

వారణాసిలో నిన్న ఎలాంటి దుర్ఘటనలు జరగలేదు. పరిస్థితి అదుపులోకి వచ్చిందని అధికారులు అంటున్నారు.

పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి లక్నోనుంచి కార్మిక పరిశ్రమల మంత్రి శ్రీ ప్రభునారాయణ్‌సింగ్, ఢిల్లీనుంచి ఉత్తర ప్రదేశ్ స్థానిక సంస్థల మంత్రి శ్రీ వరదేశ్వరపాండే నిన్న హుటాహుటీనివారణాసి వచ్చారు.

హనుమాన్ సాదక్ మొహల్లా ఘటనలు ప్లాన్‌ప్రకారం సాగించబడినవని. ముందుగానే పెట్రోల్, విద్యుచ్ఛక్తి కనెక్షన్లను తెంచివేశారని స్థానిక ప్రజలు మంత్రులకు వివరించారు.

వారణాసిలో 144 వ సెక్షన్ జారీచేశారు. వివిధ పేటలలో శాంతి సంఘాలను ఏర్పాటు చేయాలని శ్రీ ప్రభునారాయణ్ సింగ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పంజాబ్ ప్రభుత్వం పట్ల పాటియాలారాజు విశ్వాసం

చండీఘర్, ఏప్రిల్ 22

పంజాబ్ శాసన సభలో కాంగ్రెస్ పక్షం వారు ఐక్య సంఘటన ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తే, తాను, తన వర్గం శాసన సభ్యులు ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు చేస్తామని పాటియాలా మహారాజు శ్రీ యాదవీంద్రసింగ్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

గవర్నరు ప్రసంగానికి కాంగ్రెస్ ప్రతిపాదించిన సవరణలను అనుకూలంగా తాను ఓటు చేసినంతమాత్రాన, ఐక్యసంఘటన ప్రభుత్వం పట్ల తనకు విశ్వాసంలేదన్న అర్థం తీయరాదని ఆయన వివరించారు.

రాజ్యసభకు శ్రీ మాలవీయ నామినేషన్

లక్నో, ఏప్రిల్ 22

ఉత్తరప్రదేశ్ శాసనసభా నియోజక వర్గానుండి మాజీ కేంద్రమంత్రి శ్రీ కేశవ దేవ్ మాలవీయా రెండు రాజ్యసభస్థానాలకు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

రాయబరేలి నియోజకవర్గం నుండి శ్రీమతి ఇందిరా గాంధీ బలరాంపూర్ నియోజకవర్గంనుండి జనసంఘ్ నాయకుడు అటల్ బిహారీ వాజపాయ్ లోక్‌సభకు ఎన్నికైనందున పై స్థానాలు ఏర్పడ్డాయి.

ఇంతవరకు ఆయన నామినేషన్ పత్రాలు మూడుసార్లు దాఖలు చెయ్యబడ్డాయి. నామినేషన్లు దాఖలుకు ఆఖరి తేదీ ఏప్రిల్ 24 ఉపసంహరణకు ఏప్రిల్ 27 వ తేదీ ఆఖరి గడువు అవసరమైతే మే 4 న ఎన్నిక జరుగుతుంది.

మే 6 కు పూర్వం పూర్తి కాగల ఉప ఎన్నికలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22

మే 6 వ తేదీన రాష్ట్రపతి ఎన్నికలు జరగడానికి పూర్వమే రాజ్యసభ ఉపఎన్నికలన్నీ పూర్తి కాగలవని అధికార ప్రతినిధి తెలిపారు. రాజ్యసభలో 18 స్థానాలకు ఉప ఎన్నికలు జరగవలసి వుంది.

లోక్‌సభలో ఖాళీగావున్న 8 స్థానాలలోను 6 స్థానాలకు ఉప ఎన్నికలు మే 6 వ తేదీకి పూర్వమే పూర్తి కాగలవు.

వివిధ రాష్ట్రాలలో ఖాళీగావున్న 24 శాసన సభా స్థానాలలోను 12 స్థానాలకు ఉప ఎన్నికలను మే 6 కు పూర్వం పూర్తి చేస్తారు.

రాష్ట్ర వ్యవసాయ మహాసభ సన్నాహాలు:

ఆహ్వాన సంఘం ఏర్పాటు

అధ్యక్షులుగా శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య కార్యదర్శి శ్రీ బొడ్డు కృపానందం

[విశాలాంధ్ర విలేకరి]

మంగళగిరి, ఏప్రిల్ 23

పెదవడ్లపూడిలో జరిగే 8 వ రాష్ట్ర వ్యవసాయ కార్మిక మహాసభను జయప్రదం చేయటానికి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య అధ్యక్షతన ఆహ్వానసంఘం ఏర్పడింది.

ఆహ్వాన సంఘానికి శ్రీ బొడ్డు కృపానందం కార్యదర్శిగా, శ్రీ వల్లూరి రామకృష్ణయ్య కోశాధికారిగా నియుక్తులయ్యారు

మహాసభ సన్నాహక సమావేశం నిన్న మంగళగిరి ఆఫీసులో తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి శ్రీ వన్నవ వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగింది. ఈ సమావేశానికి తాలూకాలోని ఎనిమిది గ్రామాల నుండి నలభై మంది వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు హాజరైనారు. సమావేశంలో జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ తుమ్మల వెళ్ళ గోవిందయ్య, డిప్యూటీ యూనియన్ నాయకులు, శ్రీ వల్లూరు గంగాధరరావు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నాగళ్ళరామకృష్ణయ్య గార్లు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ, గోవిందయ్యగార్లు రాష్ట్ర వ్యవసాయ కార్మిక మహాసభ జయప్రదం చేయవలసిన కర్తవ్యం గురించి, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న యిబ్బందులు, ఇండ్ల సమస్య, లంజల్లు, సుంచిసీటి కౌలత, పాలేర్ల సమస్యలపై పార్టీ కార్యకర్తలు వ్యవసాయ సంఘం కార్యకర్తలు కదిలి కృషి చేయవలసిన అవసరం గురించి వివరించారు.

మహాసభను జయప్రదం చేయటానికి కార్యకర్తలు, ఉత్సాహం కనపర్చుకొని తమ తమ కర్తవ్య నిర్వహణకు బాధ్యతలు తీసుకొన్నారు. శ్రీ శివారెడ్డి తమ మహాసభ సందర్భంలో యెనిమిది గ్రామాలలో మహాసభ ప్రాముఖ్యతను వివరించే ప్రచార కార్యక్రమం నిర్వహించటానికి సభకు రెండువందల రూపాయలు విరాళం 1 మణుగు మిర్చి వసూలు చేయటానికి, నాలుగువందలు వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం చేర్పించటానికి బాధ్యత తీసుకొన్నారు.

అలాగే నంబూరు కామ్రేడ్స్ మహాసభకు 1 బస్తా నియ్యం రెండువందల రూపాయలు చందా వసూలు చేయటానికి బాధ్యత తీసుకొన్నారు. సుద్దపల్లి, చింతపల్లిపాడు, పొన్నెకల్లు, పెదకాకాని, గార పాడు మొదలైన గ్రామాలనుంచి వెయ్యి రూపాయలు విరాళాలు వసూలుచేసి యివ్వటానికి ఆ గ్రామాల కార్యకర్తలు బాధ్యతలు తీసుకున్నారు. గుండిమెడ గ్రామం నుండి కందులు, నిడమర్రు గ్రామంనుండి మిర్చి సంపాదించటానికి నిశ్చయించారు.

ఆహ్వాన సంఘం

ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య ఉపాధ్యక్షులుగా శ్రీమతి పాటిబండ్ల రాజ్యలక్ష్మి (సర్పంచ్ గుండిమెడ) శ్రీ పుత్కనూరి వెంకటేశ్వరరావు (సర్పంచ్ చిర్రావూరు) శ్రీ భీమిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీ మాకిరెడ్డి చిన్న సాంబిరెడ్డి గార్లు కార్యదర్శిగా శ్రీ బొడ్డు కృపానందం సహాయ కార్యదర్శిగా శ్రీ వల్లూరు రామకృష్ణయ్య గార్లను ఎన్నుకోవడమైనది.

అహ్వాన సంఘం సభ్యులుగా 27-10-66 తేదీ రెవెంద్రపాడు సెంబులో ఏర్పాటు చేసిన ఆహ్వానసంఘంలోని సభ్యులందరితో పాటు ఈ క్రిందివారిని కూడ ఆహ్వాన సంఘం సభ్యులుగా తీసుకొనవలానికి సమావేశం నిర్ణయించింది. శ్రీయుతులు కొప్పరాతి కృష్ణయ్య, షేక్ నాయూడు సాహెబ్ భావన నీలారావయ్య (ఉపసర్పంచ్ పెద వడ్లపూడి) భావన బాబయ్య (పెదవడ్లపూడి కమ్యూనిస్టు శాఖ కార్యదర్శి) మహమ్మద్ పరీద్. కాలింబేగ్, దొడ్డ ప్రకాశరావు పొదూరుపందనం సంకురుమాషణం గుర్రం పేజారు ఆలూరు వెంకటేశ్వరరావు, అన్నాది నాగేశ్వరరావు అమర జనపన్నయ్య కొట్ట గుడ్డ సుబ్బారావు, చిటిబాబ్జు రావు, లింగినేని వెంకటేశ్వరరావు, లింగినేని ధర్మారావు జన్నాది పుల్లయ్య, అన్నాది వెంకటేశ్వరరావు, గోళ్ళ చిన్నవీరయ్య, దేవి పుల్లయ్య, బోయపాటి నారాయణ, బండారు అనిశేషయ్య గార్లను ఎన్నుకొన్నారు. మరికొందరిని కో ఆప్టు చేసికొనుటకు అధికారం ఇచ్చారు. (వి. వి.)

సత్తెనపల్లి నుంచి 50 మంది ప్రతినిధులు

మంగళగిరి, ఏప్రిల్ 21

8 వ రాష్ట్ర వ్యవసాయ కార్మిక మహాసభకు ప్రతినిధులుగా సత్తెనపల్లి తాలూకా నుండి యాభై మంది ప్రతినిధులు వస్తారని తెలుసులో యిరవై మంది కళగా బయలు దేరి గ్రామగ్రామాన ప్రచారంచేస్తూ మహాసభకు వస్తారని ఈ రోజు సత్తెనపల్లి తాలూకాన

EDUCATIONAL

Revenue Test Part I & Criminal Judicial Tests (Andhra-Pradesh) 1 Questions / Answers Parts I. II Available. Apply

Account Test Institute, Madras - 8.

ప్రకటన

నా తండ్రి వల్లూరుపల్లి లక్ష్మీ నారాయణ గార్కి పక్షవాతం జబ్బుచే స్పృహ లేక వుండగా నా సోదరి, సోదరకుమార్తెలు నేను లేనప్పుడు తెల్లకాగితములపైన సంతకములు గాని, వేలిముద్రలుగాని వేయించుకొని వాటిపైన వీలునామా వగైరాలు సృష్టించి ప్రయత్నించు చున్నట్లు తెలియుచున్నది. అట్టి కాగితములు ఎంతమాత్రము చెల్లవని యిందు మూలంగా తెలియ చేయుచున్నాను.

ఇట్లు,

వల్లూరుపల్లి గోవర్ధనరావు,

గుండిగుంట, 21-4-67.

వేలం నోటీసు

ఆంధ్రప్రదేశ్ - అటవీశాఖ

భద్రాచలం నార్తు ఫారెస్టు డివిజను భద్రాచలంలోని 1966-67 సం॥రపు పుల్లహుపులు (బ్యారన్) మరియు 1967-68 సంవత్సరపు బ్యాంబూప్లాంటేషను కూపు (భద్రాచలం రేంజి) ది. 26-4-1967 వ తేదీ మధ్యాహ్నం 2-00 గం॥లకు శ్రీ భద్రాచలం జిల్లాఫారెస్టు ఆఫీసరు (నార్తు డివిజను) వారిచేగాని; వారి అనుమతి పొందిన మరి యెవరిచేగాని భద్రాచలం జిల్లా ఫారెస్టు ఆఫీసు (నార్తు) వద్ద బహిరంగముగా వేలము వేయబడును. కావున పాటదారు లందరూ వేలము రోజున పాట కాలమునకు ముందుగా హాజరు కావలయును.

[సం,] వి. బ్రహ్మేశ్వరరావు,

జిల్లా ఫారెస్టు ఆఫీసర్,

భద్రాచలం నార్తు డివిజన్

భద్రాచలం, 7-4-1967.

SOVIET TEXT BOOKS

SCIENCE & TECHNOLOGY

ONLY METRIC SYSTEM USED

Popular Prices

Most of them Prescribed or Recommended by the INDO-SOVIET Text Book Board

Theoretical Physics	Kompaneyets	pp 560	10-80
The Structure of Atoms and Molecules	Kondratyev	544	8-40
Hand book of Elementary Physics	Koshkin	214	4-25
Introduction to Physics	Kitaigorodsky	719	9-60
Theory of Elasticity	Filonenko - Borodich	378	7-20
Quantitative Analysis	Alexeyev	491	8-40
Organic Chemistry	Pavlov and Terentyev	592	8-40
Text book of General Chemistry	Nekrasov	480	7-20
Higher Mathematics	I. Suvorov	310	7-20
Problems in Mathematical Analysis	Demidovich	400	7-20
General Geology	Lange	300	5-40
Reclemative Social Science	Plyusnin	398	7-20
General Metallurgy	N. Sevryukov & others	545	7-00
Metallurgist's Hand book	A. Group of authors	274	6-50
Fundamentals of Electrical Engineering	M. Kuznetsov	460	7-20
Power Stations and Substations	L. Baptidanov & V. Tarasov	462	7-20
Mine Electrician	Y. Mikheyev & L. Fadbizovich	465	7-20
Materials for Eletrical Engineering	B. M. Tarayev	200	5-40
Electric Slag Welding	B. Paton	365	7-00
Heat Treatement of Metals	B. Zakharov	311	6-50
Heat Treatement	Kamenichny	276	3-60
Production of Ferro-Alloys	Piss	278	6-00
Open Hearth Practice	Bornatsky	340	7-20
Gas Welding & Cutting	Glizamenenko	430	7-20
Materials Handling Equipment	Rudenko	335	7-20
Building Construction Drawing	P. Barasukov	302	6-00
Conveyers and Related Equipment	V. Dyachkov & V. Spivakovsky	375	7-20
Structural Design of Sea Going Ships	N. Barabanov	464	7-20
Marine Power Plant	P. Akimov	580	8-40
Marine Auxiliary Machinery and Systems	M. Khetagurov	498	7-20
Mathematical Control Machines	A. Lasktov	380	7-20
Essentials of Crystallography	Y. Flint	226	5-40
A Course of Mineralogy	A. Betekhtin	643	9-60

POSTAGE EXTRA

Place orders with

VISALAANDHRA PUBLISHING HOUSE,

Eluru Road Centre :: Vijayawada - 2

VISALAANDHRA BOOK HOUSE,

Sultan Bazar, Hyderabad.

ADMARK

కమ్యూనిజంపై తనకు 'మోజు' తీరిపోయినట్టు స్వెట్లానా ప్రకటన

న్యూయార్క్, ఏప్రిల్ 23

స్వెట్లానా తాను భావస్వాతంత్ర్యం కోరే అమెరికా చేరుకున్నానని. తనకు కమ్యూనిజంపై మోజు పూర్తిగా పోయిందనీ నిన్న ఇక్కడ చెప్పింది.

బహుశా సోమవారం నాడు స్వెట్లానా ఇక్కడ పత్రికా సమావేశంలో మాట్లాడుతుంటడ. ఈసమావేశానికి తయారు తినిపించడానికి గాను అమెను అమె "మిత్రబృందం" నుండి వేరు చేశారు.

తన నృత్యరులగురించి 80 వేల పదాలతో రచించిన గ్రంథాన్ని అచ్చువేయించడం అమెరికాలో అన్నింటికంటే తన ప్రధానమైన పని అని అమె పేర్కొన్నారు.

తాను 1963లో ఈ గ్రంథం రాశానని. అది ప్రస్తుతం ఇంగ్లీషులోకి. ఇంకా అనేక ఇతర భాషలలోకి అనువదించ బడుతున్నదని అమె చెప్పారు.

ఈగ్రంథాన్ని హార్పర్‌రోవ్ అనే ప్రచురణ సంస్థవచ్చే అక్టోబరుకాలంలో ప్రచురిస్తుంది.

స్వెట్లానా వయస్సు 42 సంవత్సరాలు అమె స్విట్జర్లాండులోని ఒక రహస్య ప్రదేశంనుండి మొన్నరాత్రి ఇక్కడకు చేరింది. అమె కెనడీ విమానాశ్రయంలో దిగిన కొన్ని నిమిషాలలోనే అమెరికా అధికారులు అమెను ఏవో రహస్య ప్రదేశానికి తీసుకెళ్లారు.

అమె ఒక ప్రకటన జారీచేస్తూ తనకు కమ్యూనిజంలో మోజుపోయిందని అన్నారు.

"నేను సోవియట్ వదలి మీ అతిథ్యం కోసం ఎందుకు ఇక్కడికి వచ్చాను? అని ప్రశ్నించుకొని తానే ఇలా సమాధానం చెప్పింది.

"దీనికి కారణాలు చాలా వున్నాయి. నా బాల్యంనుండి నాకు కమ్యూనిజం నూరిపోశారు. నేను దానిని నమ్మాను. నాలాగే నాబిడ్డలుకూడా. కానీ వయసుతో పాటు అనుభవం పెరగడంతో నేను దానికి భిన్నంగా ఆలోచించడం ప్రారంభించాను. ఇటీవల సంవత్సరాలలో రష్యాలోని మనుషులు ఆలోచించడానికి నర్చించడానికి వాదోపవాదాలు జరపడానికి ప్రారంభించారు. మేము ఇకనీమాత్రముమూకుబోధించిన విషయాలపల్లె యాంత్రికంగా కట్టుబడి వుండలేము."

మతంగూడా నాలో పెద్ద మార్పు తెచ్చింది. దేవుడ్డిగురించి ఒక్కమాటకూడా మాట్లాడుకోని కుటుంబంలో నేను పెరిగాను. కానీ నేను ఎదిగిన తర్వాత. ఏ ఒక్కరి హృదయంలో దేవుడు లేకుండా జీవించడం దుస్తరమని తెలుసుకొన్నాను. ఇతరులు బోధనలు గానీ, సహాయం గానీ లేకుండా నా ఆంతట నేను ఈ నిర్ణయానికి వచ్చాను. అది ఒక గొప్ప మార్పు. అప్పటినుండీ నాకు కమ్యూనిజం ప్రధాన విషయాలు. ప్రధానమైనవిగా అగుపించలేదు" అని అమె అన్నారు.

తన భర్త బ్రిజేష్ సింగ్ అస్థికలను భారతదేశంలో నిమజ్జనం చేయడానికి స్వెతలానా ఢిల్లీ వచ్చినప్పుడు తాను ఒక నెలలో సోవియట్ తిరిగి వెళ్ళగలనని భావిస్తున్నట్లు చెప్పిన విషయం పాఠకులకు విదితమే. అమె అటు విమృత ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం తోడ్పాటుతో స్విట్జర్లాండ్‌కు వెళ్ళి అక్కడ రహస్యంగా ఆదివారాలపాటు గడిపినసమ్మట ఇక్కడికి వచ్చింది.

ప్రస్తుతం తన హృదయంలో తీవ్రతరమైన పోరాటం సాగుతున్నదని, తిరిగి సోవియట్ వెళ్ళడం తనకు అసాధ్యమని నిర్ణయించుకొన్నానని అమె చెప్పారు. తన పిల్లలు సోవియట్‌లో వుండడంవల్ల తాను కలతచెందుతున్నానని చెప్పారు.

బ్రిజేష్‌సింగ్‌తో తన వివాహాన్ని గురించి అమె అభివర్ణిస్తూ "దురదృష్ట వశాత్తూ సోవియట్ అధికారులు మా పెండ్లిని అధికారికంగా గుర్తించ నిరాకరించారు. ఆయన విదేశీయుడవడమే దీనికి కారణం. నా పేరు మూలంగా నేను ప్రభుత్వ ఆస్తిగా పరిగణింపబడుతూ వచ్చాను. సింగ్ మృతి నాలో అణగారివున్న అంతర్గత భావాలను వెలికి తెచ్చింది. నేను నోరు మెదపకుండా నిగ్రహం పాటించడం అసాధ్యమని భావించాను.

సోవియట్‌లో నా జీవితాన్నిగురించి మూడేండ్లక్రితం నేను ఒక గ్రంథం రాశానని మీకు తెలియజేయదలచుకొన్నాను. ఈ కొద్ది మాటల్లో నేను చెప్పేదానికంటే నేను చెప్పదలచుకొన్న విషయాన్ని. సోవియట్‌లో వుండగా నేను చెప్పలేని విషయాలను ఈ గ్రంథం విపులంగా మీకు తెలుపుతుందని నేను అనిస్తున్నాను"అని అమె అన్నారు.

"నా పుస్తక ప్రచురణ ఇక్కడికి నాయూ త్రాలజ్ఞాన్ని తెలుపుతుంది. నేనుపొందిన భావస్వాతంత్ర్యం నన్ను ఆదనంగా రాయడానికి, నాకు ఆసక్తిగల సాహిత్య విషయాలను చదవడానికి, పరిశోధించడానికి అవకాశం కల్గిస్తుందని భావిస్తున్నాను"అని అమె అన్నారు.

చైనాలో అధికార సంపిణీ

పార్టీ ప్రెసీడియం అధ్యక్షుడిగా చౌ-ఎన్-లై

టోక్యో, ఏప్రిల్ 23

చైనాకమ్యూనిస్టుపార్టీ ప్రెసీడియం అధ్యక్షులుగా ప్రధాని చౌ-ఎన్-లై నియమించబడినట్లు పెకింగ్‌నుండి అందిన వార్తలను జపాన్ పత్రికలు నిన్న ఇక్కడ ప్రచురించాయి.

సాంస్కృతిక విప్లవకమిటీ అధ్యక్షుడు చెన్-పొటాను దౌత్యవ్యవహారాల అధిపతిగా నియమించారు.

పెకింగ్‌లో గోడపత్రికలలో తెలిపిన సమాచారాన్ని జపాన్ పత్రికలన్నీ ఇచ్చాయి.

దీనివలన చైనా కమ్యూనిస్టుపార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడులియూ-పొ-చెంగ్‌ను రక్షణ శాఖ అధిపతిగా నియమించారు.

లీ-హ్యూ-చున్‌ను పరిశ్రమ, రవాణాశాఖ అధిపతిగానూ, లీ-సీన్-సీన్‌ను ఆర్థిక - వాణిజ్యశాఖ అధికారిగానూ నియమించారు.

చెన్‌యీ పదవి ఇంకా నిర్ణయం కాలేదు. పార్టీ కేంద్ర కమిటీకి మాత్రమే ఈ బృందం బాధ్యురాలై వుంటుందట.

చైనా ఉపప్రధానిగాను, విదేశాంగమంత్రిగానూ వున్న చెన్‌యీపై ఇటీవల విమర్శలు వచ్చినప్పటికీ అయనకు ఈ కొత్త అధికార బృందాలో స్థానం లభించడం గమనార్హమని జపాన్ పత్రికలు రాశాయి. విదేశాంగ వ్యవహారాల పదవిని ప్రస్తుతం చెన్‌పోటాకు అప్పగించడం చెన్‌యీ హోదాను తగ్గించడమే నని ఈ పత్రికలు రాశాయి.

సోవియట్ నాయకత్వంపై చైనా దూషణ

హాంకాంగ్, ఏప్రిల్ 23

సోవియట్ నాయకులు "లెనినిజానికి నిప్పుమారిన విద్రోహులు" అంటూ చైనా సైనిక పత్రిక "లిబరేషన్ ఆర్మీ" నిన్న తిట్టిపోసింది, సోవియట్ నాయకత్వం "విప్లవ ప్రతీఘాతుక పవిత్రకూటమి"లో అమెరికాతో కుమ్మక్కు అవుతున్నదని దూషించింది.

లెనిన్ జయంతి సందర్భంగా సోవియట్ నాయకత్వంపై ఈ పత్రిక చేసిన దూషణలను నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

"సోవియట్ రివిజనిస్టులు 'మార్క్సిజం - లెనినిజానికీ, అంతర్జాతీయ శ్రామిక వర్గ లక్ష్యానికీ ద్రోహం" చేశారని ఈ పత్రిక ఆడిపోసింది.

ప్రపంచంలో ప్రప్రథమ సోషలిస్టు దేశమైన సోవియట్ యూనియన్ ప్రస్తుతం "రివిజనిస్టు చీకటి మేఘాలతో అవృతమై వుంది." అని తదనంతరసంస్థ ఆరోపించింది. అమెరికా దురాక్రమణ దార్లకు వియత్నాం ప్రజానీకం లొంగేలా చేయడానికి సోవియట్ ప్రతి అవకాశాన్నీ వినియోగిస్తున్నదంటూ ఆరోపించింది.

రేడియో

మంగళవారం — ఏప్రిల్ 25

శక 1889 ★ వైశాఖ 5

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం. భక్తి గీతం-ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 ఆం.వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 బడాదారులు; 6.55 విరామసంగీతం; 7.00 తె. వా; 7.15 వీణ: కోకా సత్యవతి; 7.45 సంగీత శిక్షణ (సీనియర్లకు); 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 టి.ఆర్. సుబ్రహ్మణ్యం; 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికులకు; 1.00 పనిలా వాణీ; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం; 6.00 ఆం. వా; 6.05 ప్రా. వా; 6.15 వాద్యబృందం; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 పంటసీమలు; 7.00 తెవా; 7.15 తెలుగుబాట; 7.30 రేడియో వార్తావాహిని; 7.45 లలిత సంగీతం; 8.00 శ్రోతల ఉత్తరాలకు - జవాబులు; 8.15 ప్రసంగం; 8.30 రేడియో న్యూస్‌రీల్; 8.40 ప్రాదేశిక సుగం సంగీత్; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 హరికథ; 10.30 ఆం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం-మంగళ ధ్వని; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 విజయవాడ వలె; 7.45 సుగం సంగీత్; 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 విజయవాడ వలె; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం: 1.00 పనిలావాణీ; 1.30 ఆం. వా; 1.40 చిత్రసీమ. 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 విజయవాడ వలె; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా; 6.15 ప్రాం. వా-ఉర్దూ; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7.00 తె. వా; 7.15 తెలుగు బాట; 7.30 రేడియో వార్తావాహిని; 7.45 ప్రసంగం; 7.55 విరామ సంగీతం; 8.00 మీరు కోరిన పాటలు; 8.30 రేడియో న్యూస్ రీల్; 8.40 సంగీత భర్జ; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 విజయవాడ వలె; 10.30 ఆం. వా; 10.35 హిం. వా; 10.40 జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలో సై)

సా॥ 5.30 నుండి రాత్రి 11.10 వరకు

శనివారములు మాత్రం

సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

హైద్రాబాద్ - (బి)

234 మీ (1060 కిలో సై.)

మధ్యాహ్నం: 2.00 లక్ష్మీశంకర్, సుశీలా సంజీవయ్య; 2.10 ఉ. వా; 2.20 కన్నడ పాటలు; 2.30 స్త్రీల కార్యక్రమం - హిందీ; 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి: 8.00 మరాఠీ శ్రోతలకు; 8.30 అమీర్‌ఖాన్; 9.15 ఉ. వా; 9.30 ఉర్దూలో వార్తలు; 10.00 వాతావరణ సూచన - సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 6.40 ఆం.వా; 6.45 సంగీతామృతం; 7.00 తె. వా; 7.15 సంగీత మంజరి; 7.30 మ. ఎ. వలె; 8.00 ఆం. వా; 8.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: ప్రాంతీయ తెయిదిగళ్; 1.00 ఆంగ్లం; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

(5.30 నుండి 6.40 వరకు 60.98 మీ.గూడా)

సాయంత్రం: 5.30 ఆంగ్లం; 6.00 ఆం. వా; 6.05 తుదిప్పాడల్‌గళ్; 6.15 విరామ సంగీతం; 6.20 స్థానిక ప్రకటనలు; 6.45 వాద్య సంగీతం; 7.00 తె. వా; 7.15 ప్రసంగం; 7.25 శ్రోతల పరిచయము; 7.30 గీతమాలిక; 8.30 ఎస్. నరసింహులు; 8.30 రేడియో న్యూస్‌రీల్; 8.40 విరామ సంగీతం; 8.45 మ. ఎ. వలె; 9.00 ఆం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 ఆంగ్లం; 10.30 ఆం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

భాషా, భావాలపై ఛందస్సు ప్రభావం

విజయవాడగోష్ఠిలో శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి శ్రీ జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి ప్రసంగాలు

విజయవాడ, ఏప్రిల్ 22

భాష, భావాలపై ఛందస్సు ప్రభావం గురించి విజయవాడలోని విశాలాంధ్ర ప్రచురణాలయంలో జరిగిన గోష్ఠిలో శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి, శ్రీ జలసూత్రం రుక్మిణీనాథ శాస్త్రిగారలు నిన్న ప్రసంగించారు.

ఈ గోష్ఠికి పలువురు సాహిత్యవేత్తలు, రచయితలు, పాత్రికేయులు హాజరయ్యారు.

ప్రధాన అతిథి శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి గారిని శ్రీ యతులు తుమ్మల వెంకట్రామయ్య, మహీధర రామమోహనరావు గారలు పరిచయంచేస్తూ ప్రస్తుతం హైద్రాబాదులో వుంటున్న శ్రీ రాంభట్ల కవి, కార్టూనిస్టు, పాత్రికేయుడు, చిత్రకారుడు, చతుర భాషియని చెప్పారు.

శ్రీ రాంభట్ల మాట్లాడుతూ పలువురు సాహితీవరులను ఒకచోటచూసి, పరిచయం చేసుకోటానికి యీగోష్ఠి ఉపయుక్తంగా వుందని చెప్పి తన ప్రసంగాన్ని ప్రారంభించారు.

మన కవులు సంస్కృత కావ్యాలు అనువాదంచేస్తూ సంస్కృత ఛందస్సులనే తెచ్చుకున్నారు. సంస్కృత పదాలకు, సమాసాలకు భారాలకు మార్గ ఛందస్సే సరయినది. వేదోచ్చారణ చేసే సమయంలో మాత్రంకు వెంబటం, తగ్గించటం జరుగుతుంది. కొన్ని పుల్లాలను కూడా వెయ్యటం జరుగుతోంది. సంస్కృత వృత్తాలను వాడుకునే మన గణాన్ని సరిపెట్టటానికి లఘువును గురువు చెయ్యటానికి పొల్లు మాటలు, హల్లు మాటలు వాడక తప్పంది కాదు. ఈ అసౌకర్యం పొల్లు మాటల వాడకానికే పరిమితంకాలేదు. ఒక నకారప్పొల్లు గణ సౌలభ్యంకోసం వేస్తే భావంమీద, భావ మీద ఛందస్సు పెత్తనం తీసుకున్నదన్నమాటే కదా. ఈ సంస్కృత వృత్తాలు నడపడానికి సంస్కృత సమాసాలు వెయ్యకతప్పదు. పార్శ్వదాలు వెయ్యకపోతే గజల్ నడవనట్లు, 'గజల్' తెలుగులోరాసినా అంత్యప్రాసలకోసం పార్శ్వదాలు వేసితీరాలి. దీనివల్ల తెలుస్తోందేమంటే ఒక భాషలోని ఛందస్సు తీసుకుంటే ఆ ఛందస్సుతోపాటు ఆ మాటలు తీసుకోకతప్పదు. అంటే ఆ ఛందస్సు మన భావంమీద, భాషమీద అధికారం వహిస్తుంది. కవికి స్వాంతగొంతుక తగ్గుతుంది. వ్యాకరణాన్నను సరించి కవితా స్వరూపం ఎలా మారుతుందో ఛందస్సునుబట్టి కూడా కవిత బాహిరరూపం మారుతోంది. రూపంతోపాటు భావమూ మారుతోంది. అంటే, నీవు చెప్పాలనుకున్నది చెప్పాలనుకొన్నట్లు చెప్పలేక పోతావన్నదే సారాంశం.

సంస్కృత ఛందస్సు అక్షరగణాల్లోనూ, తెలుగు ఛందస్సు మాత్రాగణాల్లోనూ వుంటుంది. అక్షర గణాలు నియమితమైనవి. దానిలో ఎవరు వృత్తంరాసినా ఒకే విధమైన నడక వస్తుంది. కాని సంస్కృతంలో కార్యూలానికి రాజశేఖరుడు ప్రసిద్ధి అని చెబుతారు. దీనికి కారణం నేనిలా ఊహిస్తున్నాను. మహారాష్ట్రంలో కార్యూల వృత్తానికి ప్రసిద్ధి. రాజశేఖరుడు మహారాష్ట్రుడని ఒకవాదం ఉండనే ఉందికదా, అలా చెప్పుకోవటమే తప్ప వృత్తరచనా విధానంలో కవికీ కవికీ భేదం కనబడదు. దేశీఛందస్సులో అయితే ప్రతికవికీ భేదం కనిపిస్తుంది. మాత్రా ఛందస్సు నడక సరిస్తుంది. నడక భావాన్నను సరిస్తుంది. భావ కూడా భావానికి తగినది రాకతప్పదు. కవి వ్యుత్పన్నుడైతే, శ్రీ నాథుడు సీస రచనలో నిద్దహస్తుడు అనే ప్రశస్తి రావటానికి కూడా కారణం యిదే. అవి గణబద్ధమై నప్పటికీ మాత్రా బద్ధమైన పద్యాల్లాగ పాదాలను విరిచి తన ప్రత్యేకమైన రచనా విధానాన్ని ప్రదర్శించాడు. ఇందులో ఛందస్సు కవికి కట్టుబడి ఉంటుంది, పాల్కురికి సోమన్నకి పద్యరచన చేతన వునటానికి అతని మణి ప్రవాళరచనయే నిదర్శనం, కాని తను చెప్పదలచుకున్న విషయంమీద ఛందస్సు పెత్తనం చేయ్యటం యిష్టంలేదు. మాత్రాబద్ధమైన దేశి ఛందస్సులో ద్విపదను భావవాహికగా ఎన్నుకొన్నారు. ఛందస్సు భాషని, భావాన్ని ప్రత్యేకమైన దోవకి మారుస్తుందని - వృత్తాలు వాడినట్లయితే తెలుగుదనం లోపించక తప్పదని, తెలుగుకవిత వినిపించాలంటే సంస్కృత భావధాన్యం తగ్గాలంటే సంస్కృత ఛందోవ్యాకరణాలకు కట్టుబడ కూడదని నా అభిప్రాయం.

శ్రీ జలసూత్రం ప్రసంగం:

'ఛందః అవ్యాపనే'అని నిరుక్తం చెబుతున్నది. తాను చెప్పదలచుకున్న విషయం గూఢంగా ఉండటానికి భావానికి ఛందస్సు అనే తొడుగు వెయ్యాలి కవి అని పెద్దవాళ్ళు చెప్పారు. మనవాళ్లు సంస్కృత వృత్తాలు తీసుకొని సంస్కృత భాషనే విరివిగా వాడారు తప్ప తెలుగుతనం తీసుకురాలేదనేమాట నిజమే. కాని తెలుగు కవుల్లాగా సంస్కృత కవు లెవరూ వెయ్యని వృత్తాలు-అంటే పెద్ద పెద్ద వృత్తాలు వాడలేదు. హరిణీ, వసంతతిలక, ఇంద్రవజ్ర, ఉపజాతి, రథోద్ధత, మందాక్రాంత మొదలైనవే వాడారు. ఎక్కువగా వారుకొన్నది అనుష్టుప్పు. అంత కాళిదాసుడు పేరు తెచ్చిన మందాక్రాంత బాలా చిన్నది. మరి వారికంటె ఎక్కువగా ఛందస్సు మార్చి మన కవులు సాధించినదేం లేదు. సాధించినా బహుకొలది. ఇలా సంస్కృత వృత్తాలు వాడు కోడానికి నాకు రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి కన్నడ కవులు యీ వృత్తాలు వాడడం. మనవాడు కన్నడ సంప్రదాయాలనను పరిస్తూ, వారు చూపి చేసిన ఒరవడిని భారత రచన చెయ్యటం. రెండోది. తెలుగు వాళ్ళకి రాక్షస తిండి అలవాటు. పెద్దవి విస్తరిపేస్తారు. తినేది తక్కువ అయినా కుంభం తోడిన ట్లుంటేగాని కంటికి అనదు. అలాగే పెద్ద వృత్తాలో పేరా రచిస్తుంది.

ఈ రెంటినీ మించి నన్నయ్య ఇంత పెద్ద కథ. యిన్ని పాత్రలు. యిన్ని సంఘటనలు తీసుకొన్నాం కదా, తెలుగు ఛందస్సులో కథ నిర్వహించటం కష్టం. అనుకొని వుండవచ్చు. ఒక కార్యూల వృత్తాన్ని తీసుకొంటే యుద్ధవర్ణన సమాసాలతో హోయిగా వెళ్లిపోతుంది. తరువాత, వైవిధ్యం మనవాళ్ళు ఎక్కువగా కోరారు. ఛందస్సు మాటి మాటికి మార్చటం, ఇది ఎందుకో అర్థంకాదు. సంస్కృతంవాళ్లు అంత చిన్న చిన్న వృత్తాల్లో ఒకేమాట్రానికి ఒక వృత్తంగా రాస్తే మనవాళ్లు అంతలేసి వృత్తాలువాడటం, క్షణ క్షణం. ఛందస్సు మార్పుకం ఎందుకు?

ఛందస్సు కోసం సంస్కృతాన్ని తెచ్చి నెత్తిన పెట్టుకున్నాం. కాలం చేరదన్నవలుకు బడివుంది. "కాలం దక్షే" అన్న వాల్మీకి మాట తెలుగురుతనం చేమైంది. అంతగా సంస్కృత ప్రభావం మనమీద వుంది. ఇది తప్పనిది, సంస్కృతం మనలో జీర్ణించింది. కాని, సంస్కృత కవులు పోయిన మార్గం, మన పూర్వులు ఛందో విషయంలో పోలేదు. నవీనులు కొన్నిచోట్ల తిరుగబడ్డారు. వీరు ఆంగ్ల ఛందో బంధోబస్తులను తెలుగులోకి తేప్రయత్నం చేయక పోలేదు. మన తెలుగు ఛందస్సు నిజంగా పనికి మాలినదైతే - వదిలేయడంలో తప్పు లేదు.

మరి మన తెలుగు ఛందస్సులు పనికి రానివో. పనికివచ్చేవో చూసుకోవాలి. మన పూర్వులు, భారత భాగవత రామాయణాదులను మన ఛందస్సులో వ్రాశారు. నేను కోరేది మన ఛందస్సులను ఉద్ధరించండి, మహాకావ్యాలు వ్రాయండి. మన ఛందస్సు మన ఊహల్ని తెలియచెప్పనంత అసమర్థం కాదు. అని.

శ్రీ నిడదవోలు ఉమారాజేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

చేనేత వస్త్రాలకు స్పెషల్ రిబేట్

శ్రీ మెట్ల వీరయ్య విజ్ఞప్తి

పెడన, ఏప్రిల్ 23

మే 1 నుంచి 15 వరకు పదిహేను పైసలు స్పెషల్ రిబేట్ ఇచ్చి, చేనేత వస్త్రాల నిల్వల విక్రయంకు తోడ్పడాలని విజ్ఞప్తిచేస్తూ ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘం అధ్యక్షులు శ్రీ మెట్ల వీరయ్య ఈ క్రింది ప్రకటనచేస్తున్నారు:

"ఆంధ్రరాష్ట్ర చేనేత కో ఆపరేటివ్ సొసైటీ ఉద్యోగులు సమ్మె విరమించి సంతకు సంతోషం. ఉద్యోగుల సమస్యలు నేటి పరిస్థితులకు అనుగుణంగా పరిష్కరించబడాలని ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘం ఆశిస్తోంది.

"ఈ సంవత్సరం చేనేత వారోత్సవాల సందర్భంలో రాష్ట్ర చేనేత సహకార సంఘ ఉద్యోగుల సమ్మె వలితంగా అమ్మకం బ్రాంచీలు అన్నీ కూడా మూతపడి వున్నాయి. సరుకులు యేమాత్రం విడుదల కాలేదు. ప్రాథమిక సొసైటీలలో తలమునకలుగా సరుకులు నిల్వ వున్నాయి. మే నెల 1 మొదలు 15 రోజులు స్పెషల్ రిబేటు 0.15 పైసలు ఇచ్చి సరుకులు విడుదల చేయించాలని చేనేత పారిశ్రామికులకు పని కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నాము."

భారత్ సూచనకు పాక్ నిరాకరణ

సైనిక వ్యయం పరిమితి విషయమై

ఇస్లామాబాద్, ఏప్రిల్ 23

భారత-పాక్ దేశాల సైనికవ్యయం తగ్గింపును గురించి ఉభయదేశాల మధ్య సంభాషణలకు భారత్ చేసిన ప్రతిపాదనను పాకిస్తాన్ త్రోసిపుచ్చింది.

ఈ విషయంలో భారత-పాక్ విదేశాంగ మంత్రులమధ్య నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాలను పాక్ విదేశాంగశాఖ నిన్న ఇక్కడ విడుదల చేసింది.

భారత విదేశాంగమంత్రి శ్రీచాగ్లా ఫిబ్రవరి 23 వ తేదీన పాక్ విదేశాంగమంత్రి షరీఫుద్దీన్ పీర్జాదాకు ఒక లేఖ వ్రాస్తూ ప్రస్తుతం భారత - పాక్ దేశాలు ఆయుధాల మీద ఉపయోగిస్తూన్న ధనాన్ని ఆహారోత్పత్తికి, ప్రజల నిత్యావసరాల పెంపుదలకూ మళ్ళించవలసిన ఆవశ్యకత గురించి పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఇటీవల తన ఉపన్యాసంలో నొక్కి చెప్పారనీ, దానితో తాను ఏకీభవిస్తున్నాననీ, అందువల్ల ప్రధానమైన ఈసమస్యనుపరిశీలించడానికి ఉభయ దేశాల మధ్య ఉన్నతాధికార స్థాయిలో సమావేశం జరగాలనీ సూచించారు.

దీనికి గం॥ నెల 7 వ తేదీన పాక్ విదేశాంగ మంత్రి సమాధానం రాస్తూ జమ్మూ-కాశ్మీర్ వివాద పరిష్కారానికి సంప్రదింపులకు కృషి జరిగితే, ఆయుధ పరిమితి సమస్యకుకూడా వాస్తవంగా పరిశీలించవచ్చునని పేర్కొన్నారు. భారత పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతకు కాశ్మీరు సమస్యే ప్రధాన కారణ కారణమన్నారు.

"మాటతప్పకు"

అనంతపురం అభ్యుదయకళా సమితిచే ప్రదర్శన

విజయవాడ, ఏప్రిల్ 23

అనంతపురం అభ్యుదయకళాసమితివారు నిన్న రాత్రి ఇక్కడ పెద్దింట్ల హనుమంతరాయ గ్రంథాలయంలో "మాటతప్పకు" అనే నాటకాన్ని ప్రదర్శించారు.

శంకర శాస్త్రిగా అనంతపురం నాటక విద్యాలయ అధ్యాపకుడు, అభ్యుదయ కళా సమితి కార్యదర్శి శ్రీ కె. సత్యరంగారావు, కామరాజుగా శ్రీ కె. మల్లేశ్వరయ్య, రాఘవయ్యగా శ్రీ జి. రంగయ్య, కవి కుమార్‌గా శ్రీ కె రాములు, శ్రీనివాసయ్యగా శ్రీ రామాంజనేయులు, శారదగా కుమారి సుందరి తమ పాత్రలను నిర్వహించినతీరు నాటకాన్ని రక్తికట్టించింది. శాస్త్రి పాత్రధారి శ్రీ వి. కృష్ణ, రామశర్మగా శ్రీ ఏ. వి. వెంకటేశ్వర్లు సమముగా నటించారు.

శ్రీ జి. వి. బలవంతరావు బృందంవారి సేవ్య సంగీతం రసోచితంగా వుంది.

కోడెదూడలు పోయినవి

తెలుపు వన్నె, బోటు, కోడెదూడ వయస్సు సుమారు 4, 5 సంవత్సరములు. పై దూడలను గొడ్లమట్టులోనుంచి తోలుకొ